నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

పంట క్షేత్రాలను సందర్శించిన ఉషాదయాళ్



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని బొల్లికొండ గ్రామాల్లోని వరి, పత్తి, కంది పంటల ను జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలను పరిశీలించిన డిఏఓఉషా వరి పంటలో జింకు లోపం, పత్తి పంటలో తామర పురుగు, పచ్చ దోమ, కంది పంటలో శాఖల పెరుగుదలవంటి లోపాలను గుర్తించి వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను రైతు లకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి వినేకర్ తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

చాంబర్ ఆఫ్ కామర్స్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరు కావాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆహ్వానించారు. ఈమేరకు బుధవారం చాంబర్ఆఫ్ కామర్స్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసి ప్లాటినం జూబ్లీ సెలబ్రే షన్స్ జెండాలోగోను కలెక్టర్‌చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15న శోభయాత్ర, 20 నుండి 26 వరకు వివిధ క్రియల పోటీలు, శాస్త్రీయ సంగీతం, దేశభక్తి పాటల పోటీలు, కూచిపూడి, భరతనాట్య పోటీలు, 30న వజ్రోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం, అక్టోబర్ 1న జరిగే ముగింపు కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆహ్వానించి పూల బొకే అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆల్లే సంపత్, చింతలపల్లి వీరారావు, కట్కూరి నాగభూషణం పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో రూ.450 కోట్ల అభివృద్ధి పనులు





జీడబ్ల్యుఎంసీ మేయర్ గుండు సుధారాణి

అన్నిఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో గత 9ఏళ్లలో పలు పథకాల క్రింద రూ. 4500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా మాజీ కార్పొరేటర్ మెడకట్ల సారంగపాణి మలేరియా కార్మికుడు ఎర్ర రాజు, పారిశుద్ధ్య కార్మికుడు మైదం జనార్ధన్ మరణాల పట్ల కౌన్సిల్లో రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారంకౌన్సిల్‌సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ముందుంచిన 10 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ పాలక సర్వసభ్య సమా వేశానికి విచ్చేసిన బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానషమీమ్ మసూద్, కార్పోరేటర్లు, అధికారులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీఎంసీలు, సీఓ ఉద్యోగులను క్రమబద్దీకరిస్తూ పేస్కేల్ ప్రక టించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు మెప్మా సిబ్బందితో కలసి క్షీరాభిషేకం చేశారు. దీని ద్వారా కార్పొ రేషన్‌లోని 25 మందిసిబ్బందికి ఉద్యోగ క్రమబద్దీకరణ అయ్యిందని అన్నారు. జి.నో.నెంబర్ 65 ప్రకారం లక్ష్మిపురం, నక్కలగుట్ట ఐబి గెస్ట్ హౌస్ వద్ద నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లకు వైకుంఠధామలకు మంజూరు చేసిన నిధులకు అదనంగా అవసరమైన అధిక నిధులు మంజూరు కు ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు.గత నెలలో వరదల భీభత్సంతో వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, పైపులైన్లు దెబ్బతిన్నాయని అత్యవ సరంగా చేపట్టాల్సిన పనుల కోసం టీయూఎఫ్ఐ డీసీ ద్వారా రూ.250 కోట్లు కేటాయించడం ద్వారా టెండర్ల ప్రక్రియ పురోగతిలో ఉన్నాయని, త్వరలో పనులు మొదలు కానున్నాయని, ఈ రెండు నెలల్లోనే సుమారు రూ.250 కోట్లపై చిలుకు పనులకు శంఖుస్థాపనలు చేయడంతో పాటు కొన్ని డివిజన్లలో పనులు కూడా ముమ్మరంగాసాగుతున్నాయని, గ్రేటర్ వరంగల్ నగర ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన 80శాతానికి పైగా స్వచ్ఛమైన తాగు నీటి అందిస్తున్నామని, మిగిలిన 20 శాతం కాలనీలకు పైప్ లైన్ల నిర్మాణం కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

పట్టణ ప్రగతి కార్యక్రమంలో రూ.204 కోట్లవ్యయంతో 538 అభివృద్ధి పనులు చేపట్టగా రూ.132 కోట్ల నిధులను వెచ్చించి ప్రజా మరుగుదొడ్లు, సీసీరోడ్లు, కల్వర్టులు, మురుగు కాలువలు, వైకుంఠ ధామాలు, పారిశుద్ధ్య వాహనాలు, వీధి దీపాలు సమీకత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు, డంపింగ్ యార్డు, పట్టణ ప్రకతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,పార్కుల నిర్మాణం, ఓపెన్ జిమ్ లు వంటి 375 అభివద్ధి పనులు పూర్తయినాయి. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి అని తెలిపారు.సీఎం హామీ పథకం కింద రూ. 588 కోట్లతో 1408 అభివద్ధి పనులు మంజూరు కాగా రూ.253 కోట్ల వ్యయంతో 620 పనులు పూర్తి చేశారాని తెలిపారు.మున్సిపల్ జనరల్ ఫండ్ కింద రూ. 798 కోట్లతో 8083 పనులు మంజూరు కాగా ఇందులో రూ. 567 కోట్ల వ్యయంతో 6936 పనులు పూర్తయినాయని, మిగిలిన పనులు వివిధ పురోగ దశల్లో ఉన్నాయన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద రూ. 3662 కోట్లతో రూ.225 పనులు మంజూరు కాగా ఇందులో రూ.2418 కోట్లతో 164 పనులు పూర్తయి మిగిలిన పనులు వివిధ పురోగదశల్లో ఉన్నాయన్నారు. నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చేందుకు, స్వచ్ఛ సర్వే క్షన్- 2023 లో మెరుగైన ర్యాంకు సాధన కోసం ప్రణా ళిక బద్ధంగా కషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంకను అవసరమైన పనుల గురించి మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో 22 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, గుండేటి నరేందర్,చడా స్వాతి, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్‌భవ'ను ప్రారంభించిన రాష్ట్రపతి



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజల ఆరోగ్యం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాతిష్మాత్మకంగా తీసుకొని ప్రారంభించిన ఆయుష్మాన్ భవ ప్రోగ్రాం ను బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్గా ప్రారంభించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన దేశ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ తానాజీ వాకాడే పాల్గొని వైద్య అధికారులతో కలిసి వీడియోను వీక్షించారు.నేత్ర అవయవ శరీర దాన ప్రతిజ్ఞ చేయించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన నిర్ధారణ చికిత్సలు చేయడము జరుగునని తెలిపినారు. అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి అవసరమున్నవారికి ఉచితంగా బ్లడ్ అందించడం ఎవరైనా చనిపోతే వారి శరీరంలోని ఆర్గాన్స్ ఇతరులకు స్వచ్ఛందంగా అందించాలని స్వచ్ఛభారత్ ద్వారా అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాలని తెలిపినారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయుష్మాన్ భవ కార్డులు తీసుకోవాలని వారు ఇక్కడనైనా ఉచితంగా వైద్యం పొందవచ్చునని సూచించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలంతా అవగాహన కల్పించుకొని ఉచితంగా దీర్ఘకాలిక వ్యాధులకు, ఇతర జబ్బులకు టీబి, మలేరియా, ఎయిడ్స్ ,క్యాన్సర్ మొదలగు వ్యాధులకు చికిత్స చేయించుకోవాలని కోరినారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్యక్రమమును ప్రజలలో విస్తతంగా అవగాహన కల్పించి, వారికి వైద్య ఆరోగ్య శాఖలోని ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ,వైద్య సిబ్బంది అవగాహన పెంచి ప్రజలకు ఆయుష్మాన్ భవ కార్డులు తీసుకోవడానికి సహకరించాలని తెలిపినారు. ఎవరైనా ఈ ఆయుష్మాన్ భవ కాడల ద్వారా ఎక్కడైనా ఉచితంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో చికిత్సలు తీసుకోవచ్చని కోరినారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సంపత్ రావు, డిడబ్ల్యూ శారద ,అడిషనల్ డీఎంహెచ్వో సుధర్ సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ గోపాల్ రావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూదన్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,డిపిఓ అర్చన, ఆప్తాలమిక్ అధికారి ప్రతాపగిరి ప్రసాద్ ,సి ఓ కొర్నేల్ ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సంఘీభావం తెలిపిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-మట్టెవాడ

ఏకశిలా పార్కు వద్ద 15 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కంటే ముందు ఉద్యమ కాలంలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులుగా 26,000 మంది సమగ్ర శిక్ష కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నిరవధిక దీక్ష చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్లుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ స్కీం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిది విభాగాలలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు వారిని రెగ్యులరైజ్ చేయక ప్రభుత్వం దాటేస్తుందని అన్నారు. కాబట్టి తక్షణమే ఎలక్షన్ నోటిఫికేషన్ ముందే వారిని రెగ్యులర్ చేయాలని అన్నారు. అదేవిధంగా మహిళ ఉద్యోగులకు 180 రోజులపాటు ప్రసూతి కాలంలో సెలవులు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత కింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు ఆ విధంగానైనా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం అధికారులకు చెందిన ప్రయోజనాలు వీరికి కూడా చెందేలా కేసీఆర్ ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, అజయ్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అపార్ట్‌మెంట్‌లలో చోరీలకు పాల్పడ్డ అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నలుగురు సభ్యులు గల అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్లలో తాళంవేసి వున్నఇండ్లను లక్ష్యంగా చేసుకొని 8నిమిషాల్లోనే చోరీ పూర్తి చేసి వెళ్లిపోయే ముఠా ఇదన్నారు. ఎలాంటి రెక్కీ లేకుండానే నేరుగా చోరీలుచేసి వెళ్తారన్నారు. వీరి నుండి రూ.2 కోట్ల విలు వైన 2 కిలోల380 గ్రాముల బంగారం, వజ్రాల ఆభరణాలు, రూ.5.20 లక్షల విలువైన 104కిలోల గంజాయితోపాటు ఒక పిస్టల్, ఐదు రౌండ్లు, కారు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు వాకీటాకీలు, నాలుగు నకిలీ ఆధార్‌కార్డులు, రూ.5 వేల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరంతా ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన నిందితులేనన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ఘజియాబాద్‌కు చెందిన అక్బర్‌ఖురేషి, మీరట్ జిల్లాకు చెందిన కపిల్ జాటోవ్, ఘజియాబాద్‌కు చెందిన మహ్మద్ షరీఫ్, ఎండి జాద్‌ఖాన్‌లను అరెస్ట్ చేశామన్నారు. మహ్మద్ షరీఫ్, ఎండి జాద్‌ఖాన్‌లు తండ్రి కొడుకులన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ, సుబేదారి, హన్మకొండ పోలీసుస్టేషన్‌ల పరిధిలో అపార్ట్‌మెంట్లలో తాళం వేసి వున్న 8 ఇండ్లను లక్ష్యంగా చేసుకొని పట్టపగలు తాళాలు పగులకొట్టి బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదును చోరీ చేశారన్నారు. డిసిపి క్రైమ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్ట్ చేశామన్నారు. వరంగల్ నగరంలో వరుసచోరీలకు ముందు ఆదిలాబాద్‌లో అనంతరం బెంగుళూరులో ఇదే తరహాచోరీలు జరిగినట్లు గుర్తించామన్నారు. వరంగల్‌నగరంలో చోరీలుజరిగిన తీరుఎక్కడెక్కడ జరిగాయో కనుగొన్నామని, ఎపిలోని కర్నూలు జిల్లా కేంద్రంలోనూ ఇదే తరహా చోరీలు గత మే మాసంలో జరిగాయన్నారు. కర్నూలు నాల్గవ టౌన్ సిఐ శంకరయ్య ఆయన సిబ్బంది ఈ నిందితులను అరెస్ట్‌చేసి జైలుకు పంపించారని, ఈ విషయం తెలిసి వారి సహకారాన్ని తీసుకోవడంతో దర్యాప్తు త్వరితగతిన చేయగలిగామన్నారు.సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో తనిఖీలు చేస్తుండగా కొత్త వెర్నాకారును ఆపుతుండగానే నిందితులు తప్పించుకోవడానికి ప్రయత్నించారని, పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారణచేయగా చోరీల విషయం వెలుగుచూసిందన్నారు. ఈ ముఠా పలుమార్లు అపార్ట్‌మెంట్లలో తాళాలు వేసి వున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని వాటిని పగులకొట్టి చోరీలు చేసి జైలుకు వెళ్లిన వారేనన్నారు.



చెడు వ్యసనాలకు అలవాటుపడి, జల్సాలకు సులభంగా డబ్బు సంపాదించడానికి చోరీలను ఎంచుకున్నారన్నారు. ఈ ముఠా వరంగల్ నగరంలో చోరీలు చేయడానికి ముందు ఆదిలాబాద్ పట్టణంలో రెండు అపార్ట్‌మెంట్లలో తాళం వేసి వున్న ఇండ్ల తాళాలను పగులకొట్టి చోరీలకు పాల్పడ్డారన్నారు. వరంగల్‌నగరంలో హన్మకొండ పోలీసు స్టేషన్ పరిధిలో 4, మట్టెవాడ పోలీసు స్టేషన్ పరిధిలో 3, సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలో 2 చోరీలకు పాల్పడ్డారన్నారు. నిందితులు మట్టెవాడ పరిధిలో వద్దిరాజు అపార్ట్‌మెంట్‌లోకి వెళ్తుండగా వాచ్‌మెన్ అడ్డగించగా పిస్టల్‌తో బెదిరించారన్నారు. ఈ ముఠా కారులో బెంగుళూరుకు వెళ్లి 4 చోరీలకు పాల్పడిందన్నారు. ఈ ముఠా తమ వద్ద వున్న డబ్బుతో గంజాయి తక్కువధరకు కొనుగోలు చేసి ఢిల్లీలో ఎక్కువ ధరకు విక్రయించి పెద్ద మొత్తంలో డబ్బును సంపాదించాలని ములుగులో 104 కిలోల గంజాయిని కొనుగోలు చేసిందన్నారు. గంజాయితో తిరిగి వెళ్లే క్రమంలో సుబేదారి పోలీసులకు చిక్కారన్నారు. ఈ ముఠా ఇప్పటి వరకు 16 చోరీలకు పాల్పడిందన్నారు. గతంలో ఇదే ముఠా 30 చోరీలకు పాల్పడిందని వివరించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కర్నూలు ఎస్పీ క్రిష్ణ కాంత్, 4వపట్టణ ఇన్స్‌పెక్టర్ శంకరయ్య సహకరించారని వారికి పోలీసు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ముఠాను పట్టుకోవడంలో క్రైమ్ డిసిపి దాసరి మురళీధర్, క్రైమ్ ఎసిపి మల్లయ్య, మట్టెవాడ, మహిళా పోలీసు స్టేషన్, సిసిఎస్, హన్మకొండ, సుబేదారి ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యప్రసాద్, శంకర్‌నాయక్, కరుణాకర్, సిబ్బందిని పోలీసు కమిషనర్ రంగనాథ్ అభినందించారు.

కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ధర్నా



నవతెలంగాణ-వరంగల్

విధులు నిర్వర్తిస్తు పొగతో ఊపిరాడక చనిపోయిన అర్బన్ మలేరియా విభాగం కార్మికుడు ఎర్ర రాజు కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వరంగల్ కార్పొరేషన్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య మాట్లాడుతూ మృతుడి భార్యకి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని, మలేరి యా విభాగం హనుమకొండ సర్కిల్లో పని చేస్తున్న ఎర్ర రాజు సెప్టెంబర్ 12న సాయంత్రం యధావిధి గా దోమల మందు పాగింగ్ చేసుకుని ఇంటికి వెళ్లే సమయంలో తన పై అధికారి హెల్త్ ఇన్‌స్పెక్టర్ బలబద్రి రవి ఆదేశాలమేరకు నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండ లోని 60 డివిజన్‌లో ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో దోమల మందు పాగింగ్ చేస్తూ అపార్ట్మెంట్ అవడంవల్ల పొగతో ఊపి రాడక అక్కడికక్కడే మృతిచెందాడన్నారు.

కార్మిక సంఘాలతో కమిషనర్ చర్చలు సఫలం ....

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, కార్మిక సంఘాల నాయకులతో చర్చించడం వల్ల సమస్య ప్రశాంతంగా పరిష్కారం చేశారని కార్మిక సంఘాల నాయ కులు తెలిపారు. సీఎంహెచ్‌వో రాజేష్, కమిషనర్‌తో కార్మిక సంఘాలతో చర్చించి రాజు కుటుంబానికి సంబంధిం చి న ఆర్థిక సహాయం, ఇతర విషయా ల గురించి కోరగా వెంటనే కమిషనర్ ఒప్పుకొని ఎప్పుడైనా కార్మికుడు ప్రమా దంలో చనిపోతే రూ.5 లక్షల సహాయం చేద్దామని, ప్రస్తుతం రూ.2 లక్షల సహాయం, మృతుడి భార్యకు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

అదేవిధంగా ఖిలా వరంగల్ కు చెందిన డ్రైవర్ జనార్ధన్ బాలసముద్రంలోని డంపింగ్ యార్డ్ వద్దకు వెళ్లి చెత్త వేసి వస్తున్న సందర్భంగా గుండె నొప్పితో చనిపోయారని, రూ 1.5 లక్షలు ఆర్థిక సాయం, పదివేలు దహన సంస్కారాలకు ఈ ఇద్దరికీ ఇస్తామని హామీ ఇచ్చా రని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ ధర్నా లో టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు బొట్ల బిక్షపతి, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి, బరుపట్ల, సీఐటీయూ నాయకులు సింగారపు బాబు, జిల్లా అధ్యక్షుడు వుల్ల రమేష్, మహేష్, మున్నంగి రఘు, యాస బాబు రాజేష్ ఖన్నా, ఎల్లేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔటోసోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ యాత్రను విజయవంతం చేయండి



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఈనెల 16న హైదరాబాద్ ఇంజిరా పార్క్ వద్ద జరుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ యాత్ర కార్యక్రమమును రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డేలివైజ్, , కాంటిజెంట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్స్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల సాంబయ్య , తెలంగాణ వ్యవసాయిమ్యాట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సంభ్యులు ఎండి యాకూబ్ అలీ పిలుపునిచ్చారు. వర్ధన్నపేటలో వారు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ శాఖలలో లక్షా నలభై వేల నుంచి పై బడి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కాంటిజెంట్, డైలీ వేజ్ ఉద్యోగులు గత 20 సంవత్సరాల పై బడి చాలి చాలని వేతనాలతో వివిధ ఏజెన్సీల ద్వారా పనిచేస్తున్నారన్నారు. వీరికి అధికారుల, ఉద్యోగుల వేదింపులు, అధిక పనిభారం తో పనిచేస్తున్నారు. వీరికి సర్వీసు రెగ్యులర్ చేయాలని, అప్పుటి వరకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏజన్సీ వ్యవస్థ రద్దు చేసి నేరుగా ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా వేతనాలు ఇవ్వాలని, పిఆర్సి ఫిట్ మెంట్ , ఐ ఆర్ అమలు చేయాలని, భీమా సౌర్యం, హెల్త్ కార్డులు, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, తదితర డిమాండ్లపై జరిగే సంగ్రామ యాత్ర సభకు వివిధ అనుబంద సంఘాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గుని మన సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం అందరు ఐక్యంగా పాల్గొని విజయనంతా చేయాలని తుమ్మల సాంబయ్య కోరారు.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందిస్తాం

వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ నరసింహ స్వామి



నవతెలంగాణ-వర్ధన్నపేట

జిల్లాలోని దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి సదరమ్ ధ్రువపత్రాలు జారీ చేయబడతాయని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరసింహస్వామి తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సదరం శిబిరానికి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 108 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా 90మంది హాజరయ్యారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులకు సంబంధిత విభాగం వైద్యులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెంట్ నరసింహ స్వామి మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డిఆర్‌డిఎ పెన్షన్ విభాగం అధికారుల ద్వారా ధ్రువ పత్రాలు జారీ చేయబడతాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ సదరన్ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు చందు నాయక్ , ఫిజియో తెరపీస్ట్ నరసింహారెడ్డి, వేణు, భరత్, నరసింహారెడ్డి, డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు పి. పరమాత్మ, రవి క్రిష్ణ , సదరం కంప్యూటర్ ఆపరేటర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

దాడువాయి యూనియన్ అధ్యక్షునిగా దేవేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ దాడువాయి యూనియన్ అధ్యక్షునిగా ఈటల దేవేందర్ ఎన్నికయ్యారు. బుధవారం మార్కెట్ యార్డులో జరిగిన దాడువాయి యూనియన్ ఎన్నికల వివరాలను ఎన్నికల కమిటీ కన్వీనర్ నిమ్మని నాంపల్లి ప్రకటించారు. ఈటల దేవేందర్ మరియు మార్త శ్యాంసుందర్ ప్యానెల్ లకు మధ్య హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో దేవేందర్ ప్యానెల్ నుండి అధ్యక్షునిగా దేవేందర్ శ్యాంసుందర్ పై నాలుగు ఓట్ల మెజార్టీతో, ప్రధాన కార్యదర్శిగా సోల రవి అప్పాని కష్ణ పై ఆరు ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ఉపాధ్యక్షునిగా శ్యాంసుందర్ ప్యానెల్ నుండి బోనాల వీరన్న పార్శీ కష్ణ పై 26 ఓట్ల మెజారిటీతో, కోశాధికారిగా రంగు రవీందర్ పున్నం చందర్ పై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా తూర్పాటి రామ్ కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల కమిటీ కోకన్వీనర్ కొప్పుల శ్రీధర్ కోశాధికారి దుబాసిరాజు కమిటీ సభ్యులు సదానందం, కష్ణ, అశోక్, చిరంజీవి, సంపత్, కొమురయ్య, వినోద్, పాల్గొన్నారు.

పోలీసులతో దాడి చేయించడం పిరికి చర్య



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరయిన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్యే చల్లా చాలాకొన్ని మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని 420 అని విమర్శించడం హాస్యాపదంగా ఉన్నదని,ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది,పేదలకు భూములు పంచింది కాంగ్రెస్, 108 తీసుకొచ్చింది కాంగ్రెస్, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్, ఒకే దపాలో రుణమాఫీ చేసి ప్రజల మన్ననలను పొందిన పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పంట నష్ట పరిహారం కూడా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ,ఉచిత విద్య వైద్యం ఇచ్చింది కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు మూడెకరాల భూమి, ఉచిత విద్య,దళితుల మూడెకరాల భూమి టెక్స్టైల్ పార్క్ లో ఇదే ధర్మారెడ్డి ఇంటికో ఉద్యోగం ఇస్తా ఇంకా ఇవ్వలే , నిరుద్యోగ భతి అడిగినందుకు ఎమ్మెల్యే పోలీసుతోని గొంతు తమపై దౌర్జన్యం చేసే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, ధర్మారెడ్డి మీరు కాంట్రాక్టరుగా పనిచేసారు తప్ప బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం చేయలేదు మీరు నియోజకవర్గంలో దోచుకోవడం,దాచుకోవడం నీ వంతు,24 గంటలు కరెంటు ఇస్తున్నాం అన్నావ్ కదా, ఒకరోజు మీరు దగ్గరుండి 24 గంటలు కరెంటు వస్తుందో లేదో చెప్పాలి.

అంతర్జాతీయ పోటీలకు శ్రీహరి ఎంపిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

మలేషియాలో జరుగుతున్న 35వ అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2023 పోటీలకు నగరంలోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన బలభక్తుల శ్రీహరి ఎంపికయ్యారు. ఎల్ఐసి ఉద్యోగి అయిన శ్రీహరి గతంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్ పోటీలో పాల్గొని అనేక పథకాలు సాధించాడు. ఈ సందర్భంగా శ్రీహరిని బుధవారం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు యాసిన్, ముల్క రాజు పాల్గొన్నారు.



గృహలక్ష్మి పథకం ప్రారంభం



నవతెలంగాణ-గీసుగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం మండ లంలోని మనుగొండలో పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులైన చాపర్తి సావిత్రి లచ్చయ్య ఇంటి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నమిండ్ల రమ రాజు,మాజీ సర్పంచ్ జక్కు మురళి,మాజీ ఎంపీటీసీ మూగల రవీందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు తోట పర్శరాములు ఉపసర్పంచ్ తోట రమేష్ వార్డ్ మెంబర్స్ రాసమళ్ళ కమలాకర్ మర్రి రజిత యాదగిరి రైతు కో-ఆర్డినేటర్ చాపర్తి సుధాకర్ మాజీ ఉప అధ్యక్షులు ఓదెల రాజు నాయకులు తోట కమలాకర్, బొత్త సదానందం, బొత్త శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సరిత, కందికొండ రాజు,అశోక్,సురేష్ , వీరకోటి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ నూతన వస్త్రాలను బహూకరించిన గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ లో గండ్ర దంపతులు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంను ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వామివారి కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుతూ బుధవారం మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్ గ్రామాల్లో వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రతీఇంటికి వెళ్లి స్వామి వారి విభూదిని, ధాన్యాన్ని, నూతన వస్త్రాలను ప్రతి కుటుంబానికి బహుకరించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, ఎంపిటిసి గొట్టిము క్కల స్వాతి విష్ణు, సర్పంచ్ పెంబర్తి సంతోష, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, జిన్నా రాజేందర్, రేణికుంట్ల సదయ్య, ఐలయ్య, సంతోష్, కొమ్ముల శివ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

శివాలయంలో పోలాండ్ దేశస్తురాలి పూజలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శ్రావణమాసం నెల రోజులుగా అలోపెరగకుండా ఎన్నో వివిధ పూజల అందుకున్న వేయి స్తంభాల దేవాలయం రుద్రేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి రుద్రేశ్వరీ సమేతంగా రుద్రేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం ప్రపంచ దేశంలో ఒకటైనటువంటి పోలాండ్ అనే దేశానికి చెందినటువంటి సీయోన అనే అమ్మాయి బుధవారం రుద్రేశ్వర స్వామిని దర్శించారు. ఈ సందర్భంగా సీయోన మాట్లాడుతూ నేను సుమారు 200 పైగా శివలింగాలను చూసి అభిషేకం చేశాను కానీ రుద్రేశ్వర స్వామి ఇలా తాకి అభిషేకం చేస్తే ఏదో తెలియని అనుభూతి కలిగిందని స్వామివారిలో చాలా గొప్ప వైబ్రేషన్స్ ఉన్నాయన్నారు. అలాగే ప్రతి సంవత్సరం లాగానే గణపతి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ చేశారు.

ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-దామెర

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటుచేసి రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బొట్ల చక్రపాణి మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు ఇంటిస్థలాలు ఇవ్వమంటే ప్రభుత్వం ఇవ్వడం లేదు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలను స్థలాలు ఖాళీ చేయించడం కోసం చర్యలు తీసుకునే ప్రభుత్వము ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమణదారులు ఆక్రమించుకొని పట్టాలు చేసుకుంటే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ భూమి కోల్పోయిన బాధితులు ప్రభుత్వ నష్టపరిహారం ఇచ్చిన మళ్లీ అదే భూమిని పట్టా చేసుకొని భూములను సాగు చేసుకుంటున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణం అన్నారు. నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మండలంలోని ముస్తాలపెల్లిలో సర్వే నెంబరు 218, 219లో గల భూములను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి, గోవిందు ప్రతాప్ , దామెర రమేష్, గ్రామస్తులు గణేష్, గట్టయ్య మహిళలు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలని సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలం కేంద్రంలోని 1010 సర్వే నెంబర్ లోని 2-10 గుంటల ప్రభుత్వ స్థలాన్ని మండల కేంద్రంలోని అర్హులైన పేదలందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో 1010 సర్వేనెంబర్ భూమిని సందర్శించి మండల కేంద్రంలో ఉన్న ఇంటిస్థలంలేని పేదలతో ఆ స్థలంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జెండాలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రొయ్యల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారి పార్టీ నాయకుల, రాజకీయ నాయకుల కబ్జాలో గురవుతున్నాయని ప్రభుత్వం కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని అసలు పేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వాన్ని అడిగితే ప్రభుత్వం భూములు లేవంటుందని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో 1010 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని పార్టీ గుర్తించిందని ఆ స్థలంలో పేదలతో సిపిఐఎంఎల్ లిబరేషన్ జెండాలు నాటించడం జరిగిందని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు ఇంటి స్థలాల లేని పేదలతో దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గోల్కొండ కుమార్, మహిళాసంఘం నాయకురాలు ఉమా ఠాగూర్, రాణి, సడేం లావణ్య, భద్రమ్మ ,శ్రీదేవి తో పాటు పేదలు 70 మంది పాల్గొన్నారు.

అర్హులందరికీ బీసీ కార్పొరేషన్ రుణాలు అందించాలి

నవతెలంగాణ-శాయంపేట



గ్రామీణ ప్రాంతాల్లో వెనుక బడిన కులాల చేతివృత్తుల వారిని ప్రోత్సహించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి బీసీ కార్పొరేషన్ రుణాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామానికి ఒకరు, ఇద్దరికే చెక్కులు పంపిణీ చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాయంపేట మండలంలో సుమారుగా 582 మంది బీసీ కులస్తులు బీసీ కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 35 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడం బాధాకరమన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బీసీఉప కులాలను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్ మూడు నెలల ముందు బిసి బంధు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మండలంలో బీసీ కార్పొరేషన్ రుణాలు మొదటి విడతలో 35 మందికి చెక్కులు పంపిణీ చేసి, మిగతావారికి పలు దఫాలుగా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పడం, రాబోయే ఎన్నికలలో రాజకీయంగా లబ్ధి పొందడానికెనని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి బీసీ సోదరునికి వెంటనే బీసీ బంధు ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎండి.హైదర్, లడే రాజ్‌కుమార్, పత్తి శీను, వీరన్న, పల్లెబోయిన శ్రీనివాస్, మారెపల్లి రాజు, కట్టయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ దిష్టిబొమ్మల దగ్ధం



నవతెలంగాణ-దెస్క్

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కు ప్రజ లు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ పరకాల ని యోజకవర్గ ఇంచార్జ్ పూ రెల్ల రమేష్ అన్నారు. బుధ వారం పట్టణంలోని స్థాని క అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్‌లో అగ్రకులాల అధిపతుల దిష్టిబొమ్మలకు చెప్పుల దండవేసి దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో 7శాతం ఉన్న అగ్రకులాలు 7 పార్టీలకు నాయకత్వం వహిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీల కులాలను అనుగ్రతకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నిరోజులైనా వెనుకబడిన కులాల ప్రజలను ఏ రంగంలో అభివృద్ధి చెందకుండా అడుగున అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. దేశంలో, రాష్ట్రం లో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి జరగాలంటే ప్రస్తుతం చలామణి అవుతున్న ఏడు అగ్రరాజకీయ పార్టీ అధినేతలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నాయకత్వాన్ని అప్పగిం చాలని అన్ని రంగాల్లో రిప్రకారంగా అవకాశాన్ని ఏర్పరచాలని లేనియెడ ల రాబోయే రోజుల్లో ధర్మ సమాజ పార్టీతో ప్రజలు తో మమేకమై బిజెపి, టిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులను తరిమికొట్టే పరిస్థితి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, యుగేందర్, రాజేందర్ ,నాగరాజ్, రజనీ కాం త్, శ్రీకాంత్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోశాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవడానికి అన్నిచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ సీపీ రంగనాథ్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజవాన్ బాషాతో కలిసి కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాల దృష్టిలో పెట్టుకుని గణేష్ ఉత్సవాలను, పండుగను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. హనుమకొండలో 12 చెరువు లలో నిమజ్జనం చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన చెరువుల్లో సిల్ట్, నాచు, గుర్రపుడెక్క తీసి విగ్రహ నిమజ్జనంకు అనుకూలంగా చేయాలన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ పంచాయితీ ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం శోభాయాత్రవరకు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులువెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించి పూజా కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. మట్టి విగ్రహలను ప్రజలకు అందుబాటులో ఉంచి నట్లు తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా చెత్త సే కరణ సజావుగా చేయవచ్చని అన్నారు.నిమజ్జనం అనంతరం కూడ పరిశుభ్రత పై దృష్టిసారించాలన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని వినియోగించాలని, గణేష్‌నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్ల ను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గణేష్ మండపం వద్ద అవసరమైన, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలి అని అన్నారు. సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలి అని అన్నారు. తగినంతమంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని గణేష్ మండలి వద్ద పోలీసు పెట్రోలింగ్ పకడ్బందీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయకుల నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికాబద్ధంగా చేయాలని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమ త్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవోలు,రమేష్ డీసీపీ బారి, డీఆర్డి ఏ పీడి శ్రీనివాస్‌కుమార్, మున్సిపల్ కమిషనర్స్, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, వివిధ ప్రాంతాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్‌భవ'ను సద్వినియోగం చేసుకోవాలి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



నవతెలంగాణ-సుబేదారి

అందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో అనాధిగా వస్తున్న నానుడి సర్వేజనోసుకినో భవంతు అనగా ప్రజలందరూ సుఖ శాంతులతో రోగ పీడితులు కాకుండా అందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సస్టేనబుల్ డెవలప్మెంట్ గోల్స్ సాధించుటకు గ్రామ స్థాయి కార్యాచరణ ప్రణాళిక భారత ప్రభుత్వ అన్ని మంత్రిత్వ శాఖల సహకారంతో సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఆయుష్మాన్ భవ 3.0 అప్‌ద్వారా ఇంతవరకు ఆయుష్మాన్ కార్డు తీసుకొని వారికి ఈ కార్యక్రమంలో ఇవ్వమన్నారని మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం అయిన సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సేవ పక్షోత్సవాలో భాగంగా వారానికి ఒక రోజు జిల్లా ఆసుపత్రులు ,మెడికల్ కాలేజీలు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల ఆధ్వర్యంలో "ఆరోగ్యమేళాలు" నిర్వహించబడుతాయని ముఖ్యంగా స్వచ్ఛత అభియాన్, శరీర అవయ వాల దానం కోసం ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం ,బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిబి వ్యాధి నియంత్రణలో తమవంతు పాత్ర పోషిస్తున్న నిక్షయ మిత్రలు సర్వ ప్రేమ స్వచ్ఛంధ సంస్థ ప్రతి నిధి బాల స్వామి రెడ్డిని, రెడ్ క్రాస్ సంస్థ నుండి ఈవి శ్రీనివాస రావు ను ,పాపి రెడ్డి ,జిల్లా అధికారులు సన్మానించడం జరిగింది.అనంతరం శరీర అవయవ దానం పై జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీ.వి. అశోక్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైన వారి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి గణేశ్, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్ మోహన్‌రావు మాట్లాడారు.

సాయుధ పోరాట చరిత్రను మరుగున పరిచేందుకు కుట్ర

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట చరిత్ర ప్రపంచ చరిత్రలో లిఖించ దగినదని, అలాంటి తెలంగాణ రైతాంగ సాయుధ చరిత్రను మరుగున పడేసేందుకు పాలకప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర మహోన్నతమైందని, ప్రపంచ చరిత్రలో లిఖించదగినదన్నారు. తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య వ్యవస్థకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా.. నైజాం అరాచకాలను ఎదిరించి సాయిధ పోరాటానికి సిపిఐ పార్టీ పిలుపునిచ్చిందని ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రాణ త్యాగాన్ని చేశారని వివరించారు. 3వేల గ్రామాలను విముక్తి చేసి 10లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని, సెప్టెంబర్ 17న విలీన దినోత్సవాన్ని మహారాష్ట్ర, కర్ణాటకలో నైజాం ఏలిన ప్రాంతాలను అధికారికంగా జరుపుకుంటుందని, కానీ తెలంగాణ ప్రాంతంలో రాష్ట్రంలో అధికారికంగా విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం జరపాల్సి ఉండగా దాటవేత ధోరణి, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ఈ తరానికి అందించేందుకు పాఠ్యపుస్తకాల లో పొందుపరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణసాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల స్మృతి కోసం.. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ మీద విగ్రహాలు ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్రంలో జిల్లా కేంద్రాలతో పాటు చరిత్ర కలిగిన ఆనవాళ్ళు ఉన్న ప్రాంతాలను గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఏమాత్రం సంబంధం లేదని, ఆపార్టీ అబద్ధాల ప్రచారంతో కుట్రపూరితంగా ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇది ప్రజల గమనిస్తున్నారని, తెలంగాణ ప్రాంతంలో పల్లెల్లో గ్రామాల్లో ఇప్పటికీ తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఆనవాళ్ల ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, బీకేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మోత లింగారెడ్డి, కామర వెంకట రమణ,శనిగరం రాజకుమార్, తండ ముండయ్య, విజయ్, కంచర్ల సదానందం, చంద్రమౌళి, మెట్టు శ్యాం సుందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉజ్వల భవిష్యత్తు : కల్నల్ రాజేష్‌కౌశిక్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని 8వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రాజేష్‌కౌశిక్ పేర్కొన్నారు. బుధవారం వడ్డెపల్లిలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా రాజేష్‌కౌశిక్ మాట్లాడుతూ కళాశాలలో 1500 విద్యార్థులు ఉన్నప్పటికీ మీకు మాత్రమే ఎన్‌సీసీలో చేరే అదృష్టం లభించిందని ఆర్మీ యూనిఫామ్ వేసుకొని అవకాశం లభించినందుకు మీరందరూ ఉన్నతంగా ఫీల్ కావాలన్నారు. ఎన్‌సీసీ శిక్షణలో విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు, ఫిజికల్ ఫిట్నెస్, వెపన్ ట్రెనింగ్, మ్యాప్ రీడింగ్ , అన్ని రకాల ఆర్మీ ట్రెనింగ్ శిక్షణ ఇవ్వడం ఇవ్వడంతో పాటు యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొనే అవకాశం కూడా కలుగుతుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ సెలక్షన్ కొరకు 280 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది అని ఎన్సిసి సెలక్షన్ కొరకు ఎంతో ఇష్టంగా వచ్చిన విద్యార్థుల నుండి సెలక్షన్ చాలా కష్టంగా మారిందన్నారు.

కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రాజేష్ కౌశిక్ ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఎన్సిసి కేడట్లు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కేర్‌టేకర్ డాక్టర్ కల్పన,ఆర్మీ పరేడ్ ఇన్‌స్పెక్టర్లు, హవల్దార్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిణి, కంట్రోలర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమణ పత్రం అందజేత

నవతెలంగాణ-కాజీపేట

ఎన్హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెం ట్ చేయాలని చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఎన్‌హెచ్ఎం ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా అన్నారు. తాత్కాలికంగా సమ్మెను విరమిస్తూ బుధవారం హనుమకొండ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్‌కి సమ్మెవిరమణ పత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, హామీలను అమలు చేయకుంటే మళ్ళీ నిరవధిక సమ్మె చేస్తామన్నరు. ఎన్ హెచ్ ఎం స్కీములో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం తదితర హక్కుల సాధన కోసం ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 12 వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగింది. 12వ తేదీన డిహెచ్ కార్యాలయంలో జరిగిన చర్చల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుంటే భవిష్యత్తులో మళ్లీ నిరవధిక సమ్మెలోకి వెళ్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ వచ్చేలోపు ఎన్‌హెచ్ఎం. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న జీతాము వెంటనే అమలు చేసి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీబాద్రి వేణు, దిలీప్‌కుమార్, సందీప్‌కుమార్, జిల్లా నాయకులూ నూకల అంజి, అభిషేక్, శోభారాణి, ఎండీ.రజియా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరై, కాజీపేట పట్టణ ప్రజా సమస్యల పరిష్కారం జరగడం లేదని, అధికారులకు నగర మేయర్ కు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం జరుగుతుందని కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశాన్ని బహిష్కరించి బయటికి రావడం జరిగింది. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలీలు మాట్లాడుతూ డివిజన్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం, అభివద్ధి పనులు సకాలంలో పూర్తికాకపోవడం, ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు వచ్చి లోతట్టు ప్రాంతాలు మునిగి ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నష్టపరిహారం ఇవ్వకుండా, మంచినీటి సరఫరా ప్రజలకు వారానికి ఒక్కసారి కూడా నీళ్ల ఇవ్వలేని పరిస్థితి ఉందని, అన్ని డివిజన్లను చిన్నచూపు చూస్తూ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం,నిధులు కేటాయించకపోవడం ప్రజాభివృద్ధిని అడ్డుకోవడం మౌలిక సదుపాయలను కల్పించడంలో విఫలం కావడం, ప్రజా సమస్యలను పట్టించుకోని మేయర్ మొండివైఖరి వ్యతిరేకంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

15న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

ఎంపీడీసీఎల్ కంపెనీ గౌరవ అధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 24 గంటల కరెంటు హామీ మేరకు విద్యుత్ సంస్థలోని ఉద్యోగులు అందరూ కష్టపడి అమలు చేస్తుంటే విద్యుత్ సంస్థలోని ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీ అమలు కాకపోవడంతో అందులో పని చేస్తున్న అన్ మెన్ స్పాట్ బిల్లర్స్ ఇతర ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈనెల 15న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంపెనీ గౌరవ అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఎంపీడీసీఎల్ ముందు నిరాహార దీక్ష చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మెన్ స్పాట్బిల్లర్స్ ,మీటర్ రీడర్స్, ఎస్పీఎంలో పనిచేస్తున్న కార్మికులందరూ పస్తులతో ఉండాల్సి వస్తుందని వీరికి కనీస వేతనం ఇవ్వాలని ఇటు అధికారులను అటు ప్రభుత్వాన్ని వేడుకున్న లాభం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల విద్యుత్ సంస్థలోని అన్ని యూనియన్లు జేఏసీగా ఏర్పడి రెండు నెలలుగా వివిధ దశలలో చేసిన పోరాటాల్లో మేము అధిక సంఖ్యలో పాల్గొన్నామని ఆగస్టులో జరిగిన అగ్రిమెంట్లో అన్ని యూనియన్ నాయకులు వాళ్ళ వేతనాలు పెంచుకొని మమ్మల్ని గాలికి వదిలేసారని మా సమస్యల పరిష్కారం కోసం అగ్రిమెంట్లో జరిగినపొరపాట్లపై రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు మొదలుపెట్టిన దానిలో భాగంగా ఆగస్టు 24వ తేదీ నాడు ఎన్పీ డీసీఎల్ కార్యాలయం ముందు ధర్నా చేసి మా సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన ఫలితంగా మాకు ఇచ్చే వేతనం 8300 కి అదనంగా మరొక మూడు వేలు సెమీ స్కిల్ కింద పెంచారని కానీ అన్మాన్ కార్మికుల చేస్తున్నది హైస్కూల్ వర్క్ అన్మాండ్ కార్మికులందరికీ హైస్కూల్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అందుకే సిఐటియు నాయకత్వన ఈనెల 12,13 తేదీలలో దీక్షలు చేసి 15న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఆర్టిజన్లుగా గుర్తించాలని వారికి గ్రేటు వేతనం చెల్లించాలని బిల్ కలెక్టర్ వాటర్ రీడర్స్ ఎస్ పి ఎం పి పి ఏలకు జీవో నెంబర్ 11 ప్రకారం వేతనం ఇవ్వాలని సంస్థలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులందర్నీ ఆర్టీ జనులుగా గుర్తించాలని విధినిర్వహణలో చనిపోయిన అన్‌మ్యాన్డ్ కార్మికులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియానని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు పంపిణీ గౌరవ అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి కంపెనీ జయం సెక్రటరీ ఎల్ శ్రీనివాస్ అధ్యక్షులను ప్రారంభించి సంఘీభావం ప్రకటించారు. దీక్షలో బూర వరుణ్ రాజ్, తిరునగరి రంగనాథ స్వామి ,ఎండి రఫీ సిహెచ్.ఆలోచన, కొమురెల్లి, సంతోష్, ప్రవీణ్ ,మణికుమార్ శరత్ ,అన్నం కరుణాకర్, భాను, కే.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భీమా రం చౌరస్తా సర్కిల్లో ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మం డల కార్యదర్శి జక్కుల భాను మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ల గడుస్తున్నా విద్యార్థుల ఏఒక సమస్య పరిష్కరించలేదని పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను డబ్బులు చెల్లించాలని ఒత్తిడికి గురి చేయడంతో మండల కేంద్రంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.

చదువుకు దూరమయ్యే పరిస్థితి

స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోతే పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పెద్ద ప్రమాదం ఉందని. అదేవిధంగా కనీసమౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్ జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆమంణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి అఖిల్, నరేష్, రాకేష్, ముష్కే ప్రవీణ్, ముత్యం పోలు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలని ఏఐసీసీ పర్యవేక్షకులు వరంగల్ పార్లమెంటు ఇంచార్జీ రవీంద్ర ఉత్తమ్ రావు దాల్వి అన్నారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ విజయ్ బేరి సభ విజయవంతానికి బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇంచార్జీ సింగపురం ఇందిరా అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గస్థాయి సన్నహక సమావేశం జరిగింది. వీరితో పాటుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభ, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎల్డిఎంఆర్సీ ఇన్చార్జి శ్రీ పులి అనిల్ పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17న జరగబోయే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని, రాష్ట్ర ప్రజలకు అందించే ఐదు గ్యారెంటీలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, బ్లాక్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-పాలకుర్తి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం మండలంలోని మల్లంపల్లిలో ఆ గ్రామ సర్పంచ్ గిరగాని హేమలత కుమారస్వామి గౌడ్, ఎంపీటీసీ గుగులోతు వసంత జుమ్మిలాల్, ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు పంచాయతీ కార్యదర్శి బానోతు కిషోర్‌లు భూమి పూజ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మల్లంపల్లిలో ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. రిజర్వేషన్ కల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేశాడని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి ఎల్లయ్య, పురుమ రాఘుపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి సైదులు, ఉప సర్పంచ్ తంగళ్ళపల్లి యాకయ్య, వంగాల సోమయ్య, కోరిపల్లి రాంరెడ్డి తాళ్లపల్లి దేవన్న యువజన నాయకులు, తాళ్లపల్లి రాజు, ఊరుమడ్ల రాజన్న, అక్కిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.



2వ రోజు నిరసన దీక్ష

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణను విస్మరించడం అంటే సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమే అని ఎంఎస్పీ మండల ఇంచార్జి నర్సింగ రవి మాదిగ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నెల్లుట్ల అధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ అధ్యక్షతన 2వ రోజు మహాదీక్షను చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లగా మాదిగల పోరాటానికి మద్దతు ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టుకొని, లేఖలు ఇచ్చి, తీర్మానాలు చేసి, అనేక వేదికల మీద మాట్లాడి మేం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి, పదేళ్ల గడుస్తున్న పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టకుండా నాన్చివేత ధోరణిని అవలంబించిందని, బీజేపికి ఇచ్చిన మాటకు కట్టుబడి నైజం, నిజాయితీ ఉంటే ఈపార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. తమ పార్టీ పండిట్ దీన్ దయాల్ అంత్యోదయ స్ఫూర్తికి అనుగుణంగా నడిచే పార్టీ అని చెప్పుకునే మీరూ పండిట్ దిన్ దాయల్ స్ఫూర్తికి అనుగుణమైన వర్గీకరణపై నాంచివేత ధోరణి ఎందుకని ప్రశ్నించారు. వర్గీకరణను విస్మరించడం అంటే తమ పార్టీ అంత్యోదయ సిద్ధాంతానికి, సామాజిక న్యాయానికి సమాధి చేయడమేనని మండిపడ్డారు.మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్షను సాకారం చేసేలా కీలక సమయంలో రాజకీయ పక్షాలు తమ పాత్రను తాము నిర్వర్తించాలని, ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి 29 ఏళ్ల మాదిగల సుదీర్ఘమైన పోరాటానికి న్యాయమైన ముగింపు నివ్వాలని కోరారు. పాలకులు స్పందించకపోతే గల్లీ నుంచి ఢిల్లీ వరకు దీక్షలు, నిరసనలు ఆందోళనలతో ఉద్యమాలను కొనసాగిస్తామని, జాతి యావత్తును రోడ్లు ఎక్కించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, పోరాటాలు ఉదతం కాకంటే ముందే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ప్యాట ముత్తయ్య మాదిగ, కుంటి భీమయ్య మాదిగ, కుంటి వెంకటయ్య మాదిగ, నాయకులు నల్ల సత్యం మాదిగ, నర్సింగ శ్రీను మాదిగ, దాసరి ఎల్లయ్య మాదిగ, నల్ల పరశురాములు మాదిగ, మేడ తిరుమలయ్య మాదిగ, రాగల్ల రామయ్య మాదిగ, వేముల ముత్తయ్య మాదిగ, బోట్ల సుధాకర్ మాదిగ, బోట్ల నర్సింగరావు మాదిగ, నాగరాజు మాదిగ, పరశురామ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని సింగరాజుపల్లి, బంజర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబి కండువా కప్పి బుధవారం పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. రాష్ట్రంలో కేసీఆర్,పాలకుర్తి నియోజక వర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ తగిన గౌరవం దక్కుతుందని,బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై,సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ కై గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని,పాలకుర్తి నియోజక వర్గంలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బస్వ మల్లేశ్,సినియర్ నాయకులు విక్రమ్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ లింగాల రమేశ్ రెడ్డి,జోగు సోమనర్సయ్య,కోతి ప్రవీణ్,పాలకుర్తి నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం సామాజిక భవనానికి నిధులు మంజూరు

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన కురుమ సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో కురుమ సంఘ నాయకులు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ,కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అభ్యర్థనను అందచేశారు. మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి రూపాయలు 10 లక్షలు మంజూరు చేయడమే కాక త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి కురుమ సంఘం నాయకులు, కురుమలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా మిత్రులు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంచి నీళ్ల కనకయ్య కుటుంబాన్ని బీయస్ఆర్ హోటల్ హైదరాబాద్ వారు బుధవారం పరామర్శించి 24,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన మృతుడి తోటి మిత్రుడు మంచినీళ్ల రాజు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట స్వామి, కృష్ణ, సతీష్, గాలయ్య రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల తోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎంపీపీ చిట్ల జయశ్రీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

చిరు ధాన్యాల లో పోషకాహార విలువలు ఎక్కువగా ఉన్నాయని దీంతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారంమండలం కళ్లెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సూపర్వైజర్ హంసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించబడిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహార నియమాలు ,పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంపూర్ణ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొనారు. మండ లంలోని కుందారం గ్రామంలో పోషక మాసం వారోత్సవాలలో భాగంగా చిరు ధాన్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి సహజంగా లభించే పోషకాలు వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సావిత్రి, ఉపాధ్యాయులు అంగన్వాడీ టిచర్స్ ఆశవర్క్స్ సిబ్బంది ఉన్నారు.



సాయుధ పోరాట వారోత్సవ సభను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

సెప్టెంబర్ 17న జనగామ పట్టణంలో జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏం కనకా రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఈఅహల్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో కనుకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించబడ్డ పోరాటమని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా దేశంలో భూసంస్కరణలు అమలు కావడానికి నాంది పలికిందన్నారు. భూ పంపిణీ జరిగిన తర్వాత దేశం అభివృద్ధిలో ముందడుగు వేసిందన్నారు. సాయుధ పోరాటంలో 4000 మంది అమరులైనారని తెలిపారు. అదేవిధంగా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పంచడం జరిగింది అన్నారు. ఈ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దోపిడీ, అణచివేత, అంటరానితనం పోవడానికిదోహదం చేసిందన్నారు. ఇలాంటి మహోత్తరమైన పోరాటం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ పోరాట చరిత్రను వక్రీకరించిప్రజల మధ్య చిచ్చు పెట్టే దుర్మార్గమైన ప్రచారం చేస్తుందన్నారు. బడా మీడియా కార్పొరేట్ శక్తులు బిజెపి వంత పాడుతూ చరిత్ర వాస్తవాలను వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఆనాడు సాధించుకున్న భూములను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడు దొంగల్లాగా అభివృద్ధి పేరుతో అక్రమంగా పేదల భూములు లాక్కొని రైతులను కూలీలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. భూములన్ని కార్పొరేట్ శక్తులకు అంబానీ ఆదానిలకు అప్పజెప్పింది అన్నారు. పేదలకు ఉండడానికి ఇల్లు లేదు, ఇంటి స్థలం లేదు కానీ కార్పొరేట్ శక్తులకు అడిగిందే తడవుగా వేల ఎకరాలభూములు అప్పజెప్పన్నారని విమర్శించారు. తెలంగాణ రైతాంగపోరాట స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రాజ్, ఎస్.యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, విజేందర్, బి.చందు నాయక్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పని చేయాలి : ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధి కోసం బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించటంతో బుధవారం మండల కేంద్రంలో గల ఎంపిపి ఛాంబర్ లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ పత్రాలను అం దజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్‌తో కలిసి ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను సీఎం కేసీఆర్ క్రమం తప్పకుండా అమలు చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి వల్లనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీక రించాలని తెలిపారు. క్రమబద్ధీకరణతో పాటు బాధ్యత కూడా పెరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి పనుల్లో పంచా యతీ కార్యదర్శులు ప్రజల సహకారంతో సత్ఫలితాలు సాధిం చారని తెలిపారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది అవార్డులు అందుకునేందుకు పోటీ పడాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి పంచాయతీ కార్యదర్శి గుర్తింపు ఉంటుందని అన్నారు. పాలన సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ కొత్త గ్రా మపంచాయతీలను ఏర్పాటు చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ని యమించారని, కొత్త గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. పాత గ్రామపంచాయతీలతోపాటు కొత్త గ్రామపంచాయ తీలకు సకల సౌకర్యాలు కల్పించారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని, పది రోజుల్లో పనులు ప్రారంభించాలని, ప్రారంభించకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం క్రమబద్ధీకరణ అయిన పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ, ఎంపీడీవోలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శిలు యుగేందర్, మహేష్, రమ్య, సతీష్, శిరీష, వెంకటేష్ లతోపాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌లను జీపీఎస్‌లో విలీనం చేయాలి...

పల్లె ప్రకతి పనులతో పాటు గ్రామాల అభివద్ధిలో జీపిఎస్‌లతో సమానంగా పనిచేస్తున్న ఓపిఎస్లను జిపిఎస్‌లో విలీనం చేయాలని కోరుతూ ఓపిఎస్‌లు బుధవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న వారందరినీ జెపిఎస్‌లో విలీనం చేసి ఆ తర్వాత క్రమబద్ధీకరించాలని కోరారు. స్పందించిన ఎంపీపీ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిల సమస్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

పోషణ మాసం సందర్భంగా శ్రీమంతాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధు ప్రసాద్, సిడిపిఓ రమాదేవిలు మాట్లాడుతూ గర్భిణీలు ప్రారంభం నుండి 1000 రోజుల వరకు అతి ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రతి గర్భిణీ పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వద్ది ఎల్లయ్య, వార్డ్ మెంబర్లు బొమ్మ నరసింహులు, సూపర్వైజర్ మనోహర,అంగన్వాడి టీచర్లు భాగ్య, పష్టం లక్ష్మి,హెల్పర్లు అంబవ లక్ష్మి అలాగే గర్భిణీలు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో 400 సంవత్సరాల క్రితం నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని పునరుద్ధరించి 25ఫీట్ల ధ్వజస్తంభం స్థాపించుటకు అలాగే నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వేంటేశ్వరస్వామి ఆలయం కొరకు 45ఫీట్ల ధ్వజస్తంభం రెండింటినీ ఈ రోజు నవగ్రహ స్థాపితం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడ గోపాల్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, వనం సదానందం, బండారి ఆంజనేయులు, గొట్టం వెంకట్ రెడ్డి, జీడిపల్లి సత్తి రెడ్డి, తాండ్ర అఖిలేష్ రెడ్డి, గూడ యాదగిరి రెడ్డి, గర్నెపల్లి సురేష్, గజ్జెలి బాల్ నారాయణ, తారిగొప్పుల సత్తయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షకు ఎమ్మెల్యే బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ బిల్లు పెడతామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్, జిల్లా నాయకులు గాదె శ్రీధర్, మంద శ్రీనివాస్, నలిమేల నాగరాజు, చాడ ఏలీయా, హరిక్రిష్ణ, మండల ఇంచార్జీ గోవింద్ ఇస్సాక్, గుర్రం నవీన్, మేడ యాకస్వామి, రాంచందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో అంబటి రాజయ్య గౌడ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథ్ పల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంబటి రాజయ్య గౌడ్ తన తల్లిదండ్రులు ఎల్లమ్మ చంద్రయ్య గౌడులస్మారకార్థం గ్రామపంచాయతీకి బాడీఫ్రీజర్,శవపేటిక సిమెంటు బెంచీలు లక్ష రూపాయలు అందజేశారు. దీంతో గ్రామస్తులు ఆయన సేవలను కొనియాడారు. జనగామ శ్రీ సాయిలయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలు పొందుతున్నారు. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యం ప్రతి ఒక్కరికి ఉండాలని గ్రామ సర్పంచ్ తూముకుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ 320 ఆఫ్ గవర్నర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ మాజీ నామాల బుచ్చయ్య గౌడ్, నిమ్మ రాంరెడ్డి, కుర్ర రాజుగౌడ్, రాజమౌళి, లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన సంబోజ్ ఈశ్వరయ్య బుధవారం మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాల వేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరోబార్ కృష్ణ, వార్డు మెంబర్ దికొండ రాజు, నల్ల లాజరు, బత్తిని వీరస్వామి, నర్సింగ శంకర్, నర్సింగ రవి, బోట్ల రాజు, సంబోజ్ రామచారి, ఇరంటీ వెంకటేష్, వీరస్వామి, కోయ్యడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా చింత మొగులయ్య

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డి గూడెం ఎస్సీకాలనీలో మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహా మాదిగ మండల ఇంచార్జ్ రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నిర్వహించగా చింత మొగులయ్యను ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చింత అశోక్ ఉపాధ్యక్షుడిగా, చింత వంశీ ప్రధాన కార్యదర్శిగా చింత సాగర్ కోశాధికారులుగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో దుర్గరాజు,చింత ఉపేందర్, కొంగరి ఉమేష్,చింత నిఖిల్, చింత ఉపేందర్, చింత శేఖర్, చింత ప్రసాద్, చింత యాకన్నా, చిందేటి పరశురాములు,చింత ఉపేందర్, చింత ఉమేష్, చింత అఖిల్, చింత ప్రవీణ్, చింత బంటి, చింత సాగర్ ఎమ్మార్పీఎస్ మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ధారావత్ శ్రీను నాయక్

నవతెలంగాణ-దేవరుప్పుల

డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో మండలంలోని దేవునిగుట్ట తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షుడిగా ధారావత్ శ్రీను నాయక్,ఉపాధ్యక్షుడుగాబానోత్ రమేశ్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్,సహాయ కార్యదర్శిగా రమేశ్,కోశాధికారిగా శంకర్,యూత్ అధ్యక్షుడుగా బానోత్ నర్సింహ, ఉపాధ్యక్షుడుగా శ్రీను,సలహాదారుడిగా సక్రు, రాజన్న, కుమార్,నర్సింహగా నియామకం అయ్యారని కృష్ణమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్, గ్రామ సీనియర్ నాయకులు సక్రు, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చింత చంద్రయ్యకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

జిల్లా బిజెపి అధికార ప్రతినిధి చింత సృజన్ తండ్రి చంద్రయ్య మృతి చెందగా మండల బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ నాయకులు బస్వ మల్లేష్,కొల్లూరు సోమన్న, చింత రవి, అలకుంట్ల యాదగిరి, జోగు సోమనర్సయ్య, సుడిగెల హనుమంతు, బిళ్ళ యాదవరెడ్డి, బొందుగుల సోమయ్య, శీల తిరుమలేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

స్వరాష్ట్ర పాలనలో తండాల రూపురేఖలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్వరాష్ట్ర పాలనలోనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో తండాల రూపురేఖలు మారాయని చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామ సర్పంచ్ బానోత్ రూప్లా నాయక్ అన్నారు. ఫతేపూర్ నుంచి సేవ్య తండా రహదారి పనుల్ని వైస్ ఎంపీపీ భూక్యా సరితా నర్సింహతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య సహకారంతో రూ. 2పైగా ఐటీడీఏ నిధులతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆదివాసీ గూడేలను, తండాలను పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో గార్లగడ్డ తండా సర్పంచ్ తులసి బీమాపీఏసీఎస్ డైరెక్టర్ ఉమ్ల నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు రవి, బిక్షపతి, శంకర్, రవి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం ఫతేపూర్, స్టేషన్‌ఘనపూర్ మండలం శివునిపల్లిలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్ వాడీ సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాలతో కూడిన ఆహారపదార్థాలు దోహదపడతాయని అన్నారు. సీఎం కేసీఆర్ మాతాశిశు సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అధిక ప్రాధాన్య తనిస్తోందని అన్నారు. తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషకాలు లభించే ఆహారంలను తయారు చేసే విధానాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఫతేపూర్ సర్పంచ్ బానోత్ రుప్ల నాయక్, ఎంపీవో సుధీర్ కుమార్,ఈవో శ్రీకాంత్,జూనియర్ అసిస్టెంట్ సుమలత, యంజాల ప్రభాకర్, ఐసీడీఎస్ సూపర్వైసర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు కమల, అరుణ, ఉపేంద్ర, శోభ, అనురాధ, సరోజ, స్వరూప, కారోబార్ రతన్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కొమ్మూరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి బుధవారం మండలంలోని నెల్లుట్ల బైపాస్ వద్ద జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.



సీఎం కేసీఆర్ పాలనలోనే దేవాలయాల అభివృద్ధి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో దేవాలయాలు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెందాయని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అన్నారు. మండలంలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకన్న ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యతగా సీఎం కేసీఆర్ రూ. 10కోట్ల నిధుల్ని కేటాయించినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పంచాయితీ శాఖా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాధాన్యతా క్రమంలో చేయాల్సిన పనులను చేపట్టాలని నిర్ణయించారు. రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే డా రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి,జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డికి చైర్మన్ శ్రీధర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో ముఖ్యంగా కళ్యాణ, ప్రాకార మండపం, గ్రానైట్ పనులు, అన్నదాన పార్కింగ్ సౌకర్యం, త్రాగునీరు, భక్తుల విశ్రాంతి భవనాల వంటి మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పని చేయాలని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ. 10కోట్లు వెచ్చించగా, చరిత్రలోనే గొప్పగా నిలిచిపోయేలా రెండో తిరుపతిగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిలపాలనే కాంక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని పేర్కొన్నారు. ఆలయం మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రసన్న లక్ష్మి, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, కమిటీ సభ్యులు కలకోల పోచయ్య, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన సిరికొండ నర్సయ్య (103) మరణించగా బుధవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అన్నెపు ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేసిన కార్యదర్శులు

నవతెలంగాణ-దేవరుప్పుల

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పోస్టులు గ్రేడ్ 4 పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు పొందిన ప్రభుత్వ ఉత్తర్వులను విషయం తెలిసిందే.ఈ సందర్భంగా మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు పదోన్నతుల పత్రాన్ని ఎంపీపీ బస్వ సావిత్రి, ఎంపిడిఓ సురేష్ కుమార్ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శులు వారిని గ్రేడ్ 4 కార్యదర్శులుగా ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మిస్తాం

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మిస్తామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని తాటికొండ గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పసుల యాదగిరి అధ్యక్షతన మాలల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ హలో మాల చలో ఢిల్లీ పేరిట 18 నుంచి 22 వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నా కార్యక్రమం ఉంటుందని, ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. దేశంలో రాజ్యాంగం అమలు పరచాలని పోరాటాలు చేస్తుంటే మందకృష్ణ మాదిగ మాత్రం రాజ్యాంగానికి విరుద్ధంగా, సుప్రీంకోర్టుకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ కావాలనడం సిగ్గుచేటుగా వర్ణించారు. ఏ అగ్రవర్ణ పార్టీయైనా వర్గీకరణకై మాట్లాడితే రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినట్లేనని, రాజ్యాంగంలో 341 ఆర్టికల్‌ను చేర్చి కులాల మధ్య అసమానతలు ఉంటే పార్లమెంట్లో మెజార్టీ రాష్ట్రాలు ఒప్పుకున్నట్లయితే వర్గీకరణ చేసుకోవచ్చన్నారు. కానీ గత పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు 14 రాష్ట్రాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. మందకృష్ణ మాత్రం చంద్రబాబు నాయుడు జైలుకు పంపితే తప్పు పట్టడం సిగ్గుమాలిన చర్యగా వర్ణించారు.రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించని మందకృష్ణ మాదిగ ఎవరి పక్షమో తేల్చుకోవాలన్నారు. 18 నుండి 22 వరకు జరిగే హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొగ్గం కృష్ణంరాజు, రాజు, వెంకటయ్య, భరత్, మల్లేష్, నాగరాజు, కుమార్, సంపత్, స్వాతి, ఎల్లమ్మ, మాధవి, విజయ పాల్గొన్నారు.

వర్గీకరణ చేయకుంటే బీజేపీని బొంద పెడతాం

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

ఏబిసిడి వర్గీకరణ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టకపోతే బిజెపి పార్టీని రాబోవు ఎన్నికల్లో బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి స్పష్టం చేశారు. పార్లమెంట్లో ఏబిసిడి వర్గీకరణకు బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్తో కలిసి యాదగిరి స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోతే బిజెపి ప్రధాన శత్రువు అవుతుందని అన్నారు.ఎస్సీ వర్గీకరణను విస్మరించడం అంటే సామాజిక న్యాయాన్ని సమాధి చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపి ఇచ్చిన మాటకు కట్టుబడాలని, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమశేఖర్, జలగం నరేష్, చెరుపల్లి అనిల్, సింగపురం మహేందర్, చెరుపల్లి నాగార్జున, కట్కూరి ప్రవీణ్, రడపాక రాములు, వెన్నూతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట మృతవీరుల ఆశయాలను కొనసాగిస్తాం : తమ్మెర విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వ ర్యంలో, ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగానే బుధవారం మండలంలోని, హరిపిరాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మరణశిక్ష విధించిన కమ్యూనిస్టు యోధుడు, కామ్రేడ్ వల్లపు కొమురయ్య స్తూపానికి పూలమాలవేసి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఏ ఆశయాల కోసం ఆ రోజున తెలం గాణ సాయుధ పోరాటం జరిపి, రజాకారుల చెర నుండి, నైజాము నవాబు కబం ధహస్తాల నుంచి, తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసిన, పోరాటాల చరిత్రను, ప్ర భుత్వం పాఠ్యపుస్తకాలలో పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత, ఓట్ల కోసం ఎన్నెన్నో వాగ్దానాలు చేసిన కేసీఆర్, ఐదు సంవత్సరాలు రెండవసారి పూర్తయిన, హామీలను ఇంతవరకు కూడా నెరవేర్చ లేదు. కెసిఆర్ ఏ హామీలు అయితే ప్రజలకు ఇచ్చారో, వాటిని సంపూర్ణంగా అ మలు చేసిన తర్వాతనే, ఓట్ల కోసం రావాలని ,లేకపోతే మేము ఓట్ల ముందర ని లబెడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మాజీ సర్పంచు కొమరయ్య అభి మాని, వల్లపు కొమురెల్లి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి బందు మహేందర్, అమ్మాపురం మాజీ సర్పంచ్ మామిళ్ళపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్, కర్కాల మాజీ సర్పంచు ఐలయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కలువల గ్రామానికి చెందిన గొల్ల కురుమ యాదవ సోదరులు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల పిచ్చయ్య మండల అధికార ప్రతినిధిమోడం రవీందర్, మండల కార్యవర్గ సభ్యుడు ఏదునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ కార్యదర్శి కుదురుపాక ఉపేందర్, నరేష్, మార్గం యాదగిరి తాడబోయిన కొమురయ్య బిజెపి పార్టీకి చెందిన గొడ్డేటి రాము చిలుకూరి నరసయ్య యేసు దాసరి కొమురమ్మ మొత్తం 40 కుటుంబాలు శంకరన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఏకలవ్య విద్యార్థినిలకు గోల్డ్ మెడల్స్



నవ తెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని నామలపాడు ఈఎంఆర్ఎస్ 10 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి 7 గోల్డ్ మెడల్స్, 5 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంచ్ మెడల్స్ మొత్తం 18 పథకాలను అందుకున్నారు. ఖమ్మంలో గత ఆదివారం రోజున జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2023 లో వివిధ కేటగిరీలలో తమ సత్తా చూపించి బహుమతులు కైవసం చేసుకున్నారు. కష్ణకుమారి, భార్గవి, మమత, అఖిల, దివ్యశ్రీ, మీరాబాయి విద్యార్థినిలు వివిధ కేటగిరీలో గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్స్‌ను, విజయలక్ష్మీ, స్నేహ, సౌజన్య, అనూష విద్యార్థినిలు వివిధ కేటగిరిలో సిల్వర్, బ్రాంచ్ మెడల్స్‌ను సాధించుకున్నారు. విద్యార్థినిలు సాధించిన ఘన విజయాన్ని అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కే.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, అధ్యాపక బృందం, పిఈటి విజయ నిర్మల అభినందించారు.

కేసీఆర్ మోసపూరిత మాటలను నమ్మవద్దు

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

కేసీఆర్ మోసపూరిత మాటలను నమ్మవద్దని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. బుధవారం పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమాన్ని హుస్సేన్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జెండా ఆవిష్కరించి వివిధ పార్టీలకు చెందిన పలువురిని పార్టీలో చేర్చుకున్నారు. సీఎం కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజల మభ్యపెడుతున్నారని, ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్లాల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావుబిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్ జిల్లా నాయకులు నల్లాని పాపారావు. ప్రభాకర్ రెడ్డి ,మోహన్ రావు, మురళి, అశోక్, సంపత్, దేవేందర్, బీజేవైఎం మండల నాయకులు నవీన్, సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, సతీష్, కిరణ్, కోటగిరి మురళి, దేవేందర్, అశోక్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన సాధ్యం : ఝాన్సీ రెడ్డి

భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమని టీపీసీసీ సభ్యురాలు, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి, బొత్తల తండా, టీక్య తండా, మోత్య తండాకు చెందిన సుమారు 300 మంది బీఆర్ఎస్ నాయకులు బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, జాటోత్ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ జెండా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి మాట్లాడారు. తొమ్మిదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిందేమి లేదని, ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజలకు మాయమాటలు చెబుతూ, మళ్లీ ఓట్లను పొందాలని చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళీ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, తోటకూర శ్రీనివాస్, ఓరుగంటి సతీష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య, పన్నీరు వేణు ఆవుల మహేష్, పూర్ణచందర్, కరుణాకర్, వెంకన్న, దండుగల ఎల్లయ్య భాషా బోయిన యాకయ్య ఎస్.కె సైదులు తురక భాస్కర్, తురక సుధాకర్, శివరాత్రి సంపత్, ఓర్సు ఎల్లయ్య, దంతాలపల్లి సోమనర్సయ్య, వార్డు సభ్యులు దంతాలపల్లి ఎల్లయ్య, దండుగల నర్సమ్మ, మాలోతు సోమ్లు నాయక్, దంతాలపల్లి విజయ్ కుమార్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి






నవతెలంగాణ-మరిపెడ

48 ఏళ్లగా సుమారు 70 వేల మంది తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులుగా ప్రభుత్వాలకు వెట్టి చాకిరి చేస్తున్నామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెను మూడవరోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలకు వేట్టి చేస్తున్నామని అయినా మా ఉద్యోగాలకు భద్రత లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, మెడికల్ లాంటి సౌకర్యాలు ఏమీ లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ నిర్దిష్టమైన హామీ ఇచ్చినప్పటికీ దాని అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట ప్రకారంగా మాకు రావలసిన డిమాండ్‌ను అమలు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరిపెడ మండల అధ్యక్షురాలు మంద పుష్ప ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, అబ్బాయిపాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు- నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలుజ్యోతి, కవిత , నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా,తాళ్ల ఊకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.

కొత్తగూడ : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మూడు రోజులుగా చేస్తున్న తమ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు బంగారి సమ్మక్క, గట్టి స్వరూపలు హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారానికి మూడు రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు శ్రీలత, వనిత, స్వరూప, మౌనిక, స్వప్న, యాకమ్మ అరుణ, పద్మ, సుభద్ర, ముత్తమ్మ, సారమ్మ, భారతి, వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నరసింహులపేట : మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు.మండల అంగన్‌వాడి ఉద్యోగులకు బుధవారం సంఘీభావం తెలుపుతూ అనంతరం ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్ వాడి ఉద్యోగులుగా పనిచేస్తున్నారని వీరంతా మహిళ ఉద్యోగులుగా ఉండి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్తలకు వివిధ పార్టీల సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో అంగనవాడి ఉద్యోగులు ఆయాలు పాల్గొన్నారు.

గార్ల : రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడంలో అంగన్‌వాడీ లు తమ వంతు తోడ్పాటును అందిస్తున్నారని వారిని ఉద్యోగంలో పర్మినెంట్ చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తుందని ప్రశ్నించారు.ఈ సమ్మెలో యూనియన్ జిల్లా, మండల నాయకురాలులు నీలాదేవి, టి.పద్మ,సుజాత, కె.వసంత,విక్టోరియా,ఎమ్మల్యా తదితరులు ఉన్నారు.

గూడూరు : అంగన్వాడీల సమ్మె బుధవారం నాటికి మూడో రోజుకు చేరింది. మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు ప్లే కార్డ్స్ చేతగోని శిబిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ కార్యదర్శి రఫియా బేగం,కోశాధికారి స్వరూప, లలిత పారిజాతం, రజిని, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

గంగారం : రిటైర్‌మెంట్ పొందిన అంగన్వాడీ టీచర్స్‌కు 10 లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆదేశాల మేరకు బుధవారం గంగారం మండల కేం ద్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, నాయకులు ముడిగ విజయ్ కుమార్, భుర్క శ్రీరాములు, గంగారం సర్పంచ్ చింత సారక్క, ఈసం సమ్మయ్య, చుంచ వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ దనసరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం గీత కార్మికుల మహా ధర్నా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కళ్ళు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఐదు లక్షల కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాదులో కల్లుగీత కార్మికులు మహా ధర్నా నిర్వహించడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో కేజీ కేఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలయ్యమోడం వెంకటేశ్వర్లు, గోప డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మహా ధర్నా పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీమోకులు ఇవ్వాలని, బీసీ కుల వత్తిదారులకు ఇచ్చిన జీవో నెంబర్ 5 ప్రకారం కళ్ళు గీత వృత్తిదారులకు గౌడ కులస్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ఎక్స్గ్రేషియా యధావిధిగా కొనసాగిస్తూనే గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని, 10 లక్షలకు పెంచాలని, వత్తిదారులకు 5000కు పెన్షన్ పెంచి ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గీత కార్మికులకు కమ్యూనిటీ భవనం నిర్మించాలని కల్లులో పోషక ఔషధ గుణాలను ప్రభుత్వ ప్రచారం చేయాలని అలాగే 17 డిమాండ్ల సాధన కోసం గీత కార్మికులంతా పెద్ద ఎత్తున ఈనెల 22న హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు నాయకులు గడ్డం యాక మూర్తి, ఉమ్మగాని మల్లయ్య, గంధం వెంకన్న, చింతనూరి వెంకన్న, కదిరే సోమయ్య, రాగళ్ల వెంకన్న, మాచర్ల కొమురయ్య, బుర్ర కుమారస్వామి, యాసారపు ప్రభాకర్, ఉప్పలయ్య, బొమ్మెర వెంకన్న పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆంగ్ల ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న బానోత్ సోమాణి(35) మంగళవారం తన స్వగృహంలో అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు సోమాణి సొంత గ్రామం బయ్యారం మండలం కస్తూరి నగర్ కాగా 2009లో గుండాల మండలం మార్కోడ్ అల్లపల్లి పాఠశాలలో పని చేసి 2022 జనవరి నుండి ముల్కనూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. సోమాణి పిఆర్‌టియు మండల కార్యదర్శిగా పని చేస్తూ సంఘం బలోపేతం చేయడానికి కృషి చేసారని ఆయన మరణం సంఘానికి తీరని లోటని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.నారాయణ,కార్యదర్శి యం.సతీష్ రెడ్డి,మండల అధ్యక్షుడు సిహెచ్ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సురేందర్ రెడ్డిలు కొనియాడుతూ పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడుని నియమించాలి

నవతెలంగాణ-గార్ల

గత సంవత్సరం డిసెంబర్18వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల కమిటీలను టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రద్దు చేశారని మండలానికి నూతన అధ్యక్షుడును నియమించాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.కృష్ణ గౌడ్, ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్‌లు కోరారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కమిటీలు రద్దు చేసాక మండలం నుండి 26 మంది దరఖాస్తులు చేసుకున్నారని వారి పని విధానాన్ని చూసి అధ్యక్షుడును అధిష్టానం ఎంపిక చేస్తుందని ప్రస్తుతం కమిటీ లేకుండానే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.పాత కమిటీ లే కోనసాగుతాయని అధిష్టానం కొన్ని జిల్లాలో ప్రకటించారని కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గార్ల, బయ్యారం మండలాలకు ఇంక అధ్యక్షుడుని ఎంపిక చేయ లేదని పేర్కొన్నారు.టిపిసిసి వర్కింగ్ కమిటి కన్వీనర్ మహేష్ కుమార్ గౌడ్ జారీ చేస్తేనే ఏ కమిటీ చెల్లుబాటవుతుందని చరవాణి ద్వారా తెలుసుకోగా మండల అధ్యక్షుడిని మాత్రం నిర్ణయించ లేదని చెప్పారని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలానికి నూతన అధ్యక్షుడును నియమించాలని, ఇరవై పంచాయతీల సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయాలని లేనియెడల కొందరు వ్యక్తుల తప్పుడు సమాచారంతో మండలంలో పార్టీకి నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర, జిల్లా కమిటీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు షంషాద్ బేగం,దికొండ రాము, ఎద్దు రవి, బి.సుందర్, హకిం, జెన్నయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో మరిపెడ, దంతాలపల్లి, సిరోలు, కురవి, చిన్న గూడూరు, మండలాలకు చెందిన 210 లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ఎమ్మెల్యే వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 12,000 మంది, పైగా కళ్యాణి లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులని అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు తేజావత్ శారద రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ గాదే అశోక రెడ్డి, మరిపెడ తహసిల్దార్ సైదులు, దంతాలపల్లి తాహసిల్దార్ శ్రీనివాస్ రావు, సిరోలు తహసిల్దార్ దామోదర్, కురవి తాహసిల్దార్ సునీల్, చిన్న గూడూర్ తహసిల్దార్ మహమ్మద్ అలీ, ఎంపీడీవో కేలోత్ ధనసింగ్, సీనియర్ అసిస్టెంట్ భూక్యా నందా నాయక్, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు మాచర్ల స్రవంతి భద్రయ్య, ఎడెల్లి పరశురాములు, తదితరులు ఉన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత

నవతెలంగాణ-కొత్తగూడ

గులాబి జెండా ఎత్తిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాల ప్రజలకు భరోసా కల్పించారు. నూతనంగా ములుగు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికై కొత్తగూడకు వస్తున్న ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితలకు కొత్తగూడ మండల పార్టీ నాయకులు డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని అంగడి మైదానంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబులు మాట్లాడుతూ ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి.. నిరంతరం మీ తోనే ఉంటా : బడే నాగజ్యోతి

కెసిఆర్ గారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని, నిరంతరం మీతోనే ఉంటానని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఏజెన్సీ ప్రజల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోతు జవహర్ లాల్ నెహ్రూ, గంగారం మండలాధ్యక్షులు ఇరుప సూరయ్య,బీఆర్ఎస్ యూత్ ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ నాయక్, సర్పంచులు ఈసం కాంతమ్మ స్వామి అజ్మీర రజిత రమేష్ నాయక్, కొట్టెం సావిత్రి వజ్జయ్య, బానోతు సుగుణ కిషన్, పులుసం నారాయణ, ఎంపీటీసీలు, మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, ననుబోతుల స్వప్న లింగన్న,బైరబోయిన సదా నందం, పిఎసిఎస్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షేమంగా ఇంటికి చేరుకున్న విద్యార్థి రోషన్

నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అదశ్యమైన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు తొర్రూరు మండలంలోని సోమవారపు కుంట తండాకు చెందిన ధరావత్ రామారావు కుమారుడు ధరావత్ రోషన్ మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే దినచర్యలో భాగంగా విద్యార్థుల అందరూ ఉదయం లేవగానే క్రీడా స్థలంలో వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా రోషన్ హాజరు కాలేదు. దీంతో గమనించిన ఉపాధ్యాయులు రోషన్ గురించి ఆరా తీయగా రోషన్ పాఠశాల ప్రహరీ గోడ దూకి పరారైనట్లు గుర్తించారు. ఇట్టి విషయమై పాఠశాల ప్రిన్సిపల్ సరితకు సమాచారం అందించడం, మీడియాకు సమాచారం అందడంతో అప్రమత్తమైన ప్రిన్సిపల్ సరిత పాఠశాల సిబ్బంది సురేష్, శ్రీధర్, రాజులతో గాలింపు చర్యలతో పాటు రోషన్ కుటుంబానికి సమాచారం అందించారు. గాలింపు చర్యల్లో భాగంగా రోషన్ గ్రామ శివారు పంట పొలాల్లో దాగి ఉన్నట్లు గమనించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రోషన్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇట్టి విషయమై పాఠశాల ప్రిన్సిపల్ సరితను నవతెలంగాణ వివరణ కోరగా భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.

బ్రాహ్మణ కొత్తపెల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో నెల్లికుదురు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు బొడ్డాడ సబ్ సెంటర్ పల్లె దావఖాన వైద్యాధికారి స్వాతి తెలిపారు. బ్రాహ్మణ కొత్తపల్లిలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. నెల్లికుదురు ప్రాథమిక వైద్యాధికారి అన్వేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు ఏ వైద్య పరంగా సలహా కావాలన్నా కూడా స్థానిక వైద్యశాలకు వచ్చి సమస్యలు చెప్పుకొని వారి సమస్యలను తీర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ మంగమ్మ, ఏఎన్ఎం రోజా రమణి, ఆశా వర్కర్ రేణుక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల మొద్దు నిద్ర వీడాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ


మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పనులు పెండింగ్ లో ఉంటున్నాయని అధికారుల మొద్దు నిద్ర విడాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మరిపెడ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీకి సిబ్బంది కొరత లేకుండా ఉద్యోగులందరూ ఉన్నప్పటికీ ఇంటి పన్నుల వసూల్లో జాప్యం జరుగుతుందని, అక్రమ కట్టడాలపై నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. అంతేగాక రామ విలాస్ సందు బజారు రోడ్ వెడల్పు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆ పనిని త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం చేయవద్దని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం చేసిన పనులకు బిల్లుల ఆమోదంకు ప్రవేశ పెట్టగా కొందరు వార్డు కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. మరి కొన్ని కొత్త పనులకు ప్రతిపాదన పెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మాచర్ల స్రవంతి భద్రయ్య బోడ పద్మ, పానుగోతు సుజాత వెంకన్న, జాటో కౌసల్య గణేష్, ఎడెల్లి పరశురాములు, హత్తి రామ్ నాయక్, ఊరుగొండ శ్రీనివాస్, బాదావత్ శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, మేనేజర్ మురళీకష్ణ, బిల్ కలెక్టర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

దళిత బంధు పథకం పై నిహార దీక్ష

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల అభివృద్ధి కొరకు మండల కేంద్రంలో 14 డిమాండ్ల తోటి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ నర్సింహులపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఈ దీక్షను కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రాంమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగంగా 14 అంశాలతోటి కెవిపిఎస్ దీక్ష చేపట్టడం అభినందనీయమని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలను వెంటనే విడుదల చేసి దళిత బంధు పథక లక్ష్యాలకు గండి కొడుతూ ఒక్క యూనిట్‌ను 5గురి చొప్పున పంపిణీ చేయడం పథక లక్ష్యాలను పక్కదారి పట్టించడమే అని అన్నారు. మండల ప్రజల అవసరాల కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, మరిపెడలో కొనసాగిస్తున్న బాలికల గురుకుల కళాశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేసి మండల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మందుల యాకుబ్, మహేందర్, అశోక్, శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జక్కుల లింగన్న మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం, దోమల యాకన్న రవి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమిస్తాం : కిషన్ నాయక్



నవతెలంగాణ-కురవి

గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జాతీయస్థాయిలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని, రాజ్యాంగం కల్పించిన హక్కులను విస్మరించి తెగల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వాలపై నిర్విరామంగా ఉద్యమిస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోత్ కిషన్ నాయక్ అన్నారు. ఈనెల 19,20,21 న తమిళనాడు రాష్ట్రంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం మండల కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ తరహాలో దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాల మధ్య వైరుధ్యం సష్టించే కుట్రలు బిజెపి ప్రభుత్వం చేస్తుందని, గిరిజనులంతా ఐక్యంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, గిరిజన మండలి ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజనుల అభివద్ధి కోసం పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో ఐటీడీఏ సాధన లక్ష్యంగా భవిష్యత్తులో కార్యచరణ రూపుదిద్దుతామని గిరిజనుల హక్కులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సీతారాం నాయక్, దేవా నాయక్, రాజు, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కవిత



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన చీర ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత బుధవారం పరామర్శించారు.

ప్రభుత్వం నిరంకుశ ధోరణి వీడనాడాలి

కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఇన్చార్జి రామచందర్ నాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలని అంగంన్ వాడిలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి రామచంద్రనాయక్ బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వస్తే తమ డిమాండ్లు పరిష్కారం అవుతాయని ఆశించిన వారికి నిరాశే ఎదురైందని పేర్కొన్నారు.గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సకాలంలో పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యానికి కృషి చేస్తున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖరితో చిరు ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తెలంగాణలో కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యేను బొంద పెడితే తప్ప ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం కావన్నారు. ఇప్పటికైనా మేల్కొని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తండ చిన్న రాములు, దంతాలపల్లి ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, ఏర్కొండ యాకన్న,యూత్ కాంగ్రెస్ నాయకులు కొడుపు గంటి హరికష్ణ, అనిల్ సురేష్, సేగం గణేష్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

అవుతాపురం గ్రామనికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని అవుతాపురం గ్రామం జిల్లా స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 గ్రామీణ అవార్డు పొందింది. 2 నుండి 5 వేల లోపు జనాభా ఉన్న కేటగిరీలో గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ఎంపికైంది. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా అవుతాపురం సర్పంచ్ సలిదండి మంజుల, పంచాయతీ కార్యదర్శి తాజుద్దీన్‌లకు అవార్డును అందజేశారు. కాగా జిల్లాలో 461గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో మూడు కేటగిరీల్లో 15 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, డీపీఓ నర్మద, డీఆర్డీవో సన్యాసయ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఎగ్జామ్స్ సెంటర్లను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని టెట్ ఎక్సమ్ సెంటర్లను మున్సిపల్ కమిషనర్ సరస్వతి బుధవారం టీఎస్ డబ్ల్యూఆర్‌జెసి, జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ నందు శానిటేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 15వ తారీఖున జరిగే టెట్ ఎగ్జామ్ తొర్రూర్ నందు రెండు సెంటర్లలో నిర్వహణ జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలన్నారు. శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెంటర్ యందు అభ్యర్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-కొత్తగూడ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సాదిరెడ్డిపల్లి ఏహెచ్ఎస్ పీజీహెచ్ఎం బి.సక్రు, సోషల్ ఉపాధ్యాయులు బి పూల్ సింగ్‌లకు తోటి ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఆవరణలో శాలువతో సత్కరించి సన్మానించారు. సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సక్రు మాట్లాడుతూ వరుసగా ఐదు సంవత్సరాలుగా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన విజయాల ఫలితంగానే పాఠశాల నుండి ఇద్దరికీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వరించాయన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జారీ చేసిన ఫీజు రాయితీలను వర్తింపచేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్,కమిటీ సభ్యులు తోడేటి రాములు కోరారు. మండలంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించాలని బుధవారం మండల విద్యాశాఖ అధికారి బి.పూల్ చందుకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలో రాయితీలు కల్పిస్తూ జీవో జారీ చేసినప్పటికీ ప్రయివేటు పాఠశాలలో యాజమాన్యం పిల్లలను ఫీజుల పేరుతో బయటకు పంపి వేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే స్పందించిన ఎఇవో పూల్ చంద్ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంతో చరవాణిలో మాట్లాడుతూ కలెక్టర్, జిల్లా విద్యా శాఖ జారీ చేసిన జీవో ఆదేశాలను అనుసరించి ఫీజులో రాయితీ కల్పించాలని ఆదేశించారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ సభ్యులు జి.సీతారాం, ఆర్.శంకర్, కె.కృష్ణ ఉన్నారు.

మృతికి కారణం మేడివేస్ట్ గ్రానైట్ యాజమాన్యం

నవతెలంగాణ-గూడూరు

తీగలవేణి, అర్పణపల్లి గ్రామ సమీపంలో మేడివెస్ట్ గ్రానైట్ కంపెనీ యాజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల అర్పణపల్లి గ్రామానికి చెందిన అమీర్ పాషా అనే వ్యక్తి బ్లాస్టింగ్ వల్ల చనిపోవడం దురదృష్టకరమని దీనికి బాధ్యత గ్రానైట్ యజమాన్యం వహించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వేం నితిన్ రెడ్డి అన్నారు. మేడ్ వేస్ట్ గ్రానైట్ కంపెనీలో బ్లాస్టింగ్లకు అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేస్తూ ప్రజలను భయంగాలకు గురి చేస్తున్నారన్నారు. మెడివెస్ట్ గ్రానైట్ యాజమాన్యం పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గొల్ల కురుమలకు అండగా బీఆర్ఎస్ : జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-ములుగు

గొల్ల కురుమలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ఇంచర్ల, బరిగెలపల్లి గ్రామ లబ్ది దారు లకు 12 యూనిట్ల గొర్రెలను బరిగెలపల్లి గ్రామ సమీపంలో పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ పథకాన్ని గొల్ల కురుమలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుల వృత్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని కోరారు. ఆమె వెంట ఇంచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు, సర్పంచ్ రాజయ్య, ఎంపీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్ రాములు, మద్రగాని వినయ్‌కుమార్, వెటర్నరీ అధికారి సుధారాణి, మామిడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఎన్నికల నగారా....

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

తెలంగాణలోని ఏకైక అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో ఎన్నికల నగారా మోగింది. సింగరేణి కార్మిక సంఘాలు ఎన్నాళ్ళు గానో ఎదురుచూస్తున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికలు అక్టోబర్‌లో నిర్వహించడానికి ఆర్ఎల్‌సి సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే సింగరేణి ఎన్నికలు ప్రభుత్వం రద్దు కావడానికి కొద్ది నెలల ముందే రావడం విశేషం. సింగరేణిలో ఏ యూనియన్ అయితే గుర్తింపు సంఘంగా ఎన్నుకోబడుతుందో సంబంధిత రాజకీయ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ముందంజలో ఉంటుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. అక్టోబర్ 7న నామినేషన్స్ ప్రక్రియ, అక్టోబర్ 9న నామినేషన్స్ ఫైనల్, 10న గుర్తులు కేటాయింపు, 27న ఎన్నికలు, అదేరోజు ఓట్లు లెక్కింపు ఉంటుంది.



కార్పొరేట్ బ్యాంకుల తరహాలోనే...

సహకార బ్యాంకులు : జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ లాంటి కార్పొరేట్ బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకులు పనిచేస్తున్నాయని, సహకార బ్యాంకుల పనితీరు చూస్తే అర్థం అవుతుందని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం మండలంలో సహకార బ్యాంకు తాడిచర్ల బ్రాంచ్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా సహకార చైర్మెన్ కొండూరి రవీందర్ రావు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో అక్కడక్కడ కార్పొరేట్ బ్యాంకులను మాత్రమే చూసే వారమని, నేడు తాడిచర్ల లాంటి ప్రాంతాలోనూ కార్పొరేట్ స్థాయి సహకార బ్యాంకును ప్రారంభించుకున్నాటమని తెలిపారు. కో ఆపరేటివ్ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించిన కోడూరి రవీందర్‌రావు సేవలు మరవలేనివని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోడూరు రవీందర్‌రావు సహకార బ్యాంకుల బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల కష్టాలను గుర్తించి తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలను మండల కేంద్రానికి తరలించామని చెప్పారు. భూపాలపల్లి నుంచి తాడిచర్ల, ఖమ్మంపల్లి మీదుగా మంథనికి రహదారి కోసం ఏండ్ల తరబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేశామని, త్వరలో రహదారి నిర్మాణం పూర్తవుతుందన్నారు. తాడిచర్ల జెన్‌కో సంస్థ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని, భూముల విషయంలో, నిరుద్యోగుల నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. సహకార బ్యాంకు అధికారులు రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా చెల్పూర్

నవతెలంగాణ-గణపురం



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డుల్లో చెల్పూరు గ్రామపంచాయతీకి జిల్లాస్థాయిలో ఉత్తమ జీపిగా నిలిచింది. ప్రతిరోజు చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ లాంటి పలు అంశాల్లో నిర్వహించిన సర్వేలో చెల్పూర్ కు ఉత్తమ మార్కులు వచ్చాయి. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం మున్సిపల్ హాల్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన రావు, పంచాయతీ కార్యదర్శి హేమంత్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సన్మానించారు. సర్పంచ్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో, జిల్లా అధికారుల సూచనలతో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దామని తెలిపారు. ఎంపీడీవో అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీగా బొమ్మపూర్

నవతెలంగాణ-మహదేవపూర్



స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా నిర్వహించిన సర్వేలో మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామపంచాయతీకి జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయయతీగా ఎంపికైంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బుధవారం జిల్లా కేంద్రంలో సర్పంచ్ ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి అవార్డు అందుకున్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా మహాదేవపూర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మహదేవ పూర్ గ్రామానికి జిల్లాస్థాయి ఉత్తమ జీపీ అవార్డు లభించింది. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. బుధవారం గ్రామ కార్యదర్శి సమ్మయ్యకు కూడా అవార్డు దక్కింది. 5వేల జనాభా పైగా గల గ్రామాల విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు మహాదేవపూర్‌కు దక్కించుకోవడం గర్వంగా ఉందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, ఎంపీఓ ప్రసాద్,ఎంపీడీఓ, ఏపిఓ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమ్మె @ 3వ రోజు

నవతెలంగాణ-ములుగు

తమను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, తదితర డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 3వ రోజు కొనసాగింది. గాంధీ విగ్రహం ముందు మూతికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్ధతిని అనుసరించి పోరాటంలో లేని ప్రభుత్వ తొత్తు సంఘాలతో చర్చలు జరిపిందని ఆరోపించారు. వారి ప్రధాన డిమాండ్స్ ఏవీ ప్రస్తావించలేదని మండిపడ్డారు. కేవలం చనిపోయిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకూ రూ.10 వేలు ప్రభుత్వం నిర్ణయం చేయడం దుర్మార్గం అన్నారు. ఇందులో కూడా టీచర్లకు, ఆయాలకు అమౌంట్ లో వ్యత్యాసం చూపించటం సరైంది కాదన్నారు. జీఓ రాలేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మళ్లీ పాతవే ప్రకటించారన్నారు పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని అన్నారు. లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మరాణి, మోక్ష రాణి, భాగ్యలక్ష్మి, రేణుక, అలివేలు, విజయ, అనసూర్య, బాణమ్మ, కల్పన, మానస, స్వరూప, రాధిక, సన, తదితరులు 50 మంది పాల్గొన్నారు.

టెట్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

సెప్టెంబర్ 15న గంట ముందుగా పరీక్షా సెంటర్‌కు చేరుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

సెప్టెంబర్ 15న ఉదయం 9.30 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించే టెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉదయం 8.30 గంటల నుండి 9-30 వరకు, మధ్యాహ్నం 1.30 గంట నుంచి 2-30 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని అన్నారు. సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. హాల్ టిక్కెట్ పై ఫోటో/సంతకం లేని అభ్యర్థులు గెజిటెడ్ అధికారితో ధృవీకరించిన 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జిల్లా విద్యాశాఖ అధికారితో కౌంటర్ సైన్ చేయించి హజరు కావాలని అన్నారు. జిల్లాలో 6 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 1421 మంది అభ్యర్థులు,



మధ్యాహ్నం 1178మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

ములుగు : టెట్ ఎగ్జామ్స్ రాసే విద్యార్థులకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఈనెల 15వ తేదీన టెట్ పరీక్ష నిర్వహణలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల (పరీక్షకేంద్రం)ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామని అన్నారు. ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 1892 మంది అభ్య



ర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 1295 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేలా విద్యార్థులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. విద్యాశాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్ ఏర్పాటు చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిమిషం నిబంధన అమలులో ఉన్నదని అన్నారు. అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, డీఈఓ పాణీని, ప్రిన్సిపల్ బి వెంకన్న, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అప్పని జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 15న జిల్లాలో నిర్వహించనున్న టెట్ పరీక్ష సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని టెట్ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, హాల్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పరీక్ష నిర్వహణ సిబ్బందితో సహా అభ్యర్థులు ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ పరీక్ష కేంద్రంలోకి తీసుకు రావొద్దన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల వివరాల కోసం డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెట్ సెల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 9010008345ను సంప్రదించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అప్పని జయదేవ్, డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు అంగన్‌వాడీలు పోరాడాలి

సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్ వీరయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

అంగన్‌వాడీ టీచర్లు వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాడాలని, సమ్మెను ఉధృతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. తమను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ అధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెకు అంగన్‌వాడీలు దిగిన విషయం విధితమే. బుధవారం ఏటూరునాగారం ఐసీడీఎస్ కార్యాలయం ముందు సమ్మె శిబిరాన్ని వీరయ్య సందర్శించి మాట్లాడారు.



కనీస సమస్యలు పరిష్కరించాలని పోరాడే సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికం అన్నారు. సమస్యలే లేవని చెప్పి, ప్రభుత్వం అంగన్వాడి టీచర్లను పోలీసులతో బెదిరించి పోలిస్ స్టేషన్లకు పిలిపించడం సిగ్గు చేటు అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. దీంతో అంగన్‌వాడీలు సమ్మెలోకి అనివార్యంగా దిగాల్సి వచ్చిందని అన్నారు. వేతనాలు పెంచాలని మొరపెట్టుకుంటున్నా పెంచడం లేదని, అంగన్వాడీల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు, ఐకేప వీఓఏలకు అప్పజెప్పాలనే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. జరిపిన చర్చలు పాత పద్ధతిలోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి బి సాంబ శివ, పి చిట్టిబాబు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె సరోజ, జమున, సరిత, సూరమ్మ, లలిత, రమాదేవి, అరుణ, సరళ, సుమలత, ఆదిలక్ష్మి రజిత, సుగుణ రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ములుగు

అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేయాలని, పూర్తయిన 35 ఇండ్లు అర్హులకు ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు పేద ప్రజలతో కలిసి ర్యాలీతోపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం డబుల్ బెడ్ రూమ్‌లు 95 ఇండ్లు ఐదేండ్ల



కిందట మంజూరైనట్టు తెలిపారు. నేటికీ ఇండ్ల పనులు పూర్తి చేయలేదని అన్నారు. వెంటనే అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ములుగు పట్టణానికి కొత్తగా 1000 ఇందు మంజూరు చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తూ రెండు నెలల కార్యచరణ ఉద్యమంను ప్రకటిస్తామన్నారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు బొంపల్లి ఝాన్సీ, గద్దల లక్ష్మి మమ్మద్ మున్ని, ములుగోజు రత్న, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో వంటకాల పోటీ

నవతెలంగాణ-భూపాలపల్లి

పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం, ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, వేశలపల్లి గ్రామంలో మహిళలకు బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్ రాజన్న అధ్యక్షతన చిరుధాన్యాలతో ఆహారపు వంటకాల పోటీని నిర్వహించారు.శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ అరుణ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహారంతో సమతుల పోషకాలు అందుతాయని వివరించారు. 9 రకాల చిరుధాన్యాలైన కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు మరియు సామలు తదితర వాటితో



తయారుచేసిన 15 రకాలైన పిండివంటలను ప్రదర్శించారురు. భూపాలపల్లి జిల్లా ప్రణాళిక అధికారి శామ్యూల్ హాజరై మాట్లాడారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తికి తోడ్పాటుకు చెల్పూర్‌లో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుకు రైతులు, మహిళా రైతులకు జిల్లా వ్యవసాయశాఖ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందొచ్చని వివరించారు. అనంతరం ఉత్తమ వంటకాలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, మత్స్యశాస్త్రవేత్త డాక్టర్ జి గణేష్, 30 మహిళా రైతులు, యువకులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో యూత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000మంది యువ విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, నివారణ, ట్రాఫిక్ ఉల్లంఘన, షి టీం, ర్యాగింగ్, వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కరుణాకర్ హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువతేనని, చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. ర్యాగింగ్ విష సంసక్కృతికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత తగిన అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు, యువత తమ వ్యక్తిగత వివరాలు, అపరిచితులతో పంచుకోవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే పోలీసులను ఆశ్రయించాలని, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని



అన్నారు. యువత ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలన్నారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీం విభాగం సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలకు చావు పరిష్కారం కాదని అఆన్నరు. సమస్యలు ఉంటే పోలీసులకు పిర్యాదు చేయాలని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని, బాధ్యతగా ఎన్నికల్లో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలిసుల పాత్ర కీలకం

ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, ఇందులో పోలీస్‌ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధి పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలను, మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా ఆలయ ధ్వజ స్తంభం ప్రతిష్టాపన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శుభానంద దేవీ ఆలయ ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం దుద్దిల్ల మనోహర అవధాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జరిగినది. అనం తరం హెూమాలు, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమాన్ని దేవదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ పర్య వేక్షించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా మహాదేవపూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు కలికోట దేవేందర్ అడప సమ్మయ్య, కుంభం పద్మ, సిద్ధాంతి భాను ప్రకాష్, బండి రాజయ్య కామిడి రామ్‌రెడ్డి, ఏ రమేష్ బాబు, ఆరెల్లి సత్యనారాయణగౌడ్, డి ప్రశాంత్ రెడ్డి, కోరిపల్లి దేవేందర్ రెడ్డి, కృష్ణమూర్తి శర్మ, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ రేవల్లి మమత, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత పాల్గొన్నారు.

మహిళా దొంగ అరెస్ట్... నగలు స్వాధీనం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని లింగాల గ్రామంలో ఓ ఇంట్లో ప్రవేశించి నగలు ఎత్తుకెళ్లిన కేసులో మహిళా దొంగను అరెస్ట్ చేసినట్లు చిట్యాల సీఐ వేణు చందర్ తెలిపారు. 2019లో లింగాల గ్రామానికి చెందిన గజ్జి సమ్మక్క వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కేలిరి లక్ష్మీ దొంగతనానికి పాల్పడింది. సమ్మక్క ఇంట్లో ఉన్న నగలను, నగదు దోచుకెళ్ళింది. సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం లింగాల క్రాస్ వద్ద లక్ష్మిని పట్టుకొని అరెస్టు చేశారు. ఆమె నుండి వెండి, బంగారు ఆభరనాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేవారు. మహిళా దొంగను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని, పోలీసులను సిబ్బందిని సీఐ అభినందించారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

విద్యుత్తు ఎంప్లాయిస్ యూనియన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యుత్ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోసరి భాస్కర్, కార్యదర్శి మోత్కూరి కోటి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయం ముందు రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ఏండ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 15న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులు, అన్‌మాన్డ్ కార్మికులు, మీటర్ రీడర్, ఎస్పీఎం కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రిలే నిరాహార దీక్షలో రవీందర్, హరిచందర్ సమ్మయ్య, అంకుశవాలి సురేష్ జి రవి సతీష్ ,రాజు, అశోకు, శంకర్, రాజయ్య ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే ఏరియర్స్

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి కార్మికులకు ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలని కోరుతూ ఆగస్టు 14న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పోరాటాల వల్లనే ఏరియర్స్ సాధించుకున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడారు. కోల్ ఇండియాలో ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలని కోల్ ఇండియా ప్రకటన చేసిన కానీ సింగరేణిలో కనీసానికి ఏరియర్స్ తేదీ కూడా ప్రకటించకుండా సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టామని, దీంతో ఈనెల 21న ఏరియర్స్ చెల్లించడానికి ఒప్పుకున్నారని అన్నారు. టీబీజీకేఎస్ నాయకులు కవిత మాట్లాడటం వల్లే ఏరియర్స్ వచ్చాయని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. సింగరేణికి చెల్లించాల్సిన రూ.29 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతాంగి రామచందర్, కష్ణమూర్తి, మల్లికార్జున్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ గెలుపు ఖాయం : వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

త్వరలో జరగబోయే సింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో భూపాలపల్లి ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) విజయ ఢంకా మోగించడం



ఖాయమని ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు బత్తుల వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం భూపాలపల్లి డివిజన్‌లోని కేటికే -8 గని వద్ద కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, చేకూర్చిన ఆర్థిక ప్రయోజనాలే టీబీజీకేఎస్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపిస్తాయని చెప్పారు. గతంలో కార్మిక సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను టీబీజీకేఎస్ సాధించిందన్నారు. ప్రస్తుతం కోల్ ఇండియాలో కంటే అనేక ప్రయోజనాలు కార్మికులు పొందుతున్నారని గుర్తు చేశారు. భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ అగ్ర నాయకులు వెంకట్రావు, రాజిరెడ్డి, మల్లయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. నాయకులు జగత్ రావు, రామ్ చందర్, రవీందర్, రాజేందర్, చీకటి తిరుపతి ,చీకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు జడ్పీ చైర్ పర్సన్ పరామర్శ.. ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-ములుగు

జంగాలపల్లి గ్రామంలో బుధవారం మతి చెందిన నాగెల్లి బుచ్చమ్మ మత దేహానికి పూల మాల వేసి జడ్పీ చైర్మన్ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన చింతల నిర్మళ, పెండల రాజనర్సు, ముసినపల్లి రవి కుటుంబాలను పరామర్శించి పెండాల రాజనర్సు కుటుంబానికి రూ. 3 వేలు ఆర్థిక సహాయం అందించారు. మతుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన ఆమె వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మస్రగాని.వినయ్ కుమార్,చిట్టి బాబు,గణపతి, ఇంచర్ల పిఏసిఎస్ చైర్మెన్ రాములు, ముడతనపెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20 నుండి సమ్మెకు వెళుతున్న వంట కార్మికులు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ వరకు పెంచిన వేతనాలు, పెండింగ్ వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, అన్ని అందించకపోతే, ఇదే నెల 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళతామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ముత్యాల రాజు, జేరిపోతుల పైడి బాబు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామల రామ, గుణాల రాజకుమారి ,ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి ఫర్వీన్, మనమ్మ ,మరియు జయమ్మ, వెంకటమ్మ, సరోజన, కొమరమ్మ, జయమ్మ, గౌరమ్మ, తులసి, సమ్మక్క, యాకమ్మ, కుమారి, పాపమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థికి చదువే అలంకారం: డీఈఓ పాణిని



నవతెలంగాణ-ములుగు

విద్యార్థి కి చదువే అలంకారం అని జిల్లా విద్యాశాఖాధికారి జి పాణి నీ అన్నారు.ఉన్నతి - లక్ష్య కార్యక్రమంలో భాగంగా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బుదవారం జిల్లా లోని 70 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు,85 మంది సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు జరిగిన మూడు రోజుల శిక్షణా ముగింపు కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం లో ఆరు నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులలో అభ్యసన ఫలితాల సాధనకు ఉన్నతి, 10 వ తరగతి విద్యార్థులలో గుణాత్మక ఫలితాల కోసం లక్ష్య కార్యక్రమం ను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఉపాధ్యాయులు వారికి సంబంధించిన సబ్జెక్ట్ లో వార్షిక ప్రణాళిక , యూనిట్ ప్రణాళిక తయారుచేసుకొని, ప్రతీ యూనిట్ ను పూర్తి చేయడానికి కొన్ని పీరియడ్ లను బోధన కు మరికొన్ని పీరియడ్ లను సాధన కు కేటాయించి విద్యార్థి కేంద్రంగా తరగతి బోధనాభ్యాసన ప్రక్రియ జరగాలని సూచించారు. ఉపాధ్యాయుడు విధిగా డైరీ రాయాలని తరగతి గదిలో పాఠ్యాంశం కు సంబంధించిన ఉపకరణాలు వాడాలని కోరారు. విద్యా సంవత్సరం చివరిలో ప్రతీ విద్యార్థి అన్ని పాఠ్యాంశాలలో సమగ్రమైన అవగాహన కలిగి ఆశించిన స్థాయిలో అభ్యసన ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ బడిలో చదివే చదువుతున్న ప్రతీ విద్యార్థికి చదువే అలంకారం కావాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల మంచి ఫలితాల సాధనకు ప్రతీ ఉపాధ్యాయుడు మంచి ప్రణాళిక రుపొందించుకొని కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ లగా శిరుప సతీష్, జయరామ్, శ్రావణ్, వెంకటేశ్వర రావు, నాగేశ్వర్ రావు, కష్ణ, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి:ఎంపీపీ



నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు బుధవారం మండలంలోని చల్లగరిగ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 67 వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి, కబడ్డీ, ఖోఖో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికీ ఇలాంటి ఆటలు మంచి వేదిక అని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్ర మంజుల అశోక్ రెడ్డి, ఎస్ఎంసీచైర్మన్ కె.. ప్రభాకర్ ఇంచార్జి హెచ్ఎం పి.సరిత, పీఈటీలు స్వరూపరాణి, లింగమూర్తి పీఈటీ, నైన్నాక, ఎం. సాంబరాజు పీఈటీ, జూకల్, సీహెచ్. భాస్కర్ రావు పీఈటీగోపాల్ పూర్ జె. సమ్మయ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల మరమ్మత్తులకు నిధుల విడుదల

నవతెలంగాణ-కాటారం

మంథని ఎమ్మెల్యే దుదిల్ల శ్రీధర్ బాబు చొరవతో వరదల వల్ల తెగిపోయిన వీరాపూర్, గూడూరు, రుద్రారం చెరువుల నిధులు విడుదల కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాటారం డివిజన్ లో వరదల వల్ల చెరువులు తెగిపోయి వేలాది ఎకరాల పొలాలు నిరుపయోగంగా మారి ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ ప్రాంతంలోనే ఉన్న ఇద్దరు జడ్పీ చైర్మన్లు ప్రభుత్వంలో ఉండి పట్టించుకోలేదని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో తన గళం వినిపించి చెరువుల మరమ్మత్తులకు నిధుల విడుదల కొరకు కషి చేసిన శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత రైతులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని తెలిపారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో భాగంగా బీసీ బంధు, దళిత బంధు, గహలక్ష్మి, మైనార్టీ బంధు లాంటి సంక్షేమ పథకాలు ప్రకటించిన సీఎం కేసీఆర్ ను ప్రజలు నమ్మరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సర్పంచ్ విలాసరావు, అంగజాల అశోక్ కుమార్, మహేష్ రవీందర్రావు, యూత్ అధ్యక్షులు చీమల సందీప్, కొట్టే శ్రీహరి, ప్రభాకర్, కుమార్ ,సత్యనారాయణ, చక్రపాణి, కిరణ్, పద్మి, రాజేష్, శేశి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి

నవతెలంగాణ- ఏటూరు నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక గిరిజన పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఉపాధ్యాయుల కొరత తీర్చాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన విద్యకు దూరమవుతున్న విద్యార్థులపై పట్టింపులేని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ హడావిడిగా అసంబద్ధమైన డెప్యూటేషన్స్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. బొమ్మాయిగూడెం లో పనిచేస్తున్న టీచర్ ను ఐలాపూర్ కు, రాంపూర్ లో పనిచేస్తున్న టీచర్ ను బొమ్మాయిగూడెం కు మార్చాల్సిన అవసరం ఏముందన్నారు . టీచర్లు లేక కొన్ని పాఠశాలలు మూతపడే దిశకు వస్తున్న డిడి చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఐలాపూర్‌లో ఉన్న 50 మంది పిల్లలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా మరో టీచర్ని పంపాల్సిన అవసరం ఏమున్నదన్నారు. సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలల నుండి తీయకుండా తాడ్వాయి మండలం నుంచి ఒక మహిళా టీచర్‌ను శంకరాజుపల్లి ఎందుకు బదిలీ చేశారో డిడి సమాధానం చెప్పాలన్నారు. ఏటూరునాగారం మండలం లో ఒక పాఠశాలలో విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉండి ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న వారిని అక్కడి నుంచి కదల్చకుండా డిడి సంబంధం లేకుండా డిప్యూటేషన్లు చేయడం విడ్డూరకరమన్నారు. చిన్నబోయినపల్లి ఏహెచ్ఎస్‌లో ఇద్దరి ఉపాధ్యాయులను వేరే చోటకి పంపించి మరొక ఉపాధ్యాయుని తిరిగి అదే పాఠశాలకు పంపించడం పట్లా డిడి పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు తెలిపారు. టీచర్స్ లేని పాఠశాలలకు ఉపాధ్యాయులు కావాలని అడిగితే ఆదివాసుల పై కేసులు పెట్టే అధికారులు, అక్రమ డెప్యూటేషన్స్, వ్యక్తిగత డెప్యూటేషన్స్ ఎలా ఇస్తారన్నారు. గిరిజన విద్యారంగాన్ని చూడాల్సిన అధికారులు ఇలా వ్యవహరిస్తే గిరిజన సమాజం ఎలా బాగుపడుందన్నారు. ఇప్పుడిచ్చిన డిప్యూటేన్స్ సవరించి, అవసరం ఉన్నచోటకే డెప్యూటేషన్ ఇవ్వాలని, ఆదివాసులపై పెట్టిన కేసు బేషరతుగా ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సంఘ నాయకులు సమ్మయ్య, వెంకటస్వామి, చెంచయ్య, భూమిరెడ్డి, కిరణ్ రాజేష్ , ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభానికి ఏర్పాట్లు: కలెక్టర్ భవేష్ మిశ్రా

ఆర్భాటంగా సెప్టెంబర్ 15న వైద్య కళాశాల ప్రారంభం



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఆర్భాటంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లాలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి పరిశీలించారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 100 ఎం.బీ.బీ.ఎస్. సీట్లతో వైద్య కళాశాల 2022 లో మంజూరు చేసిందని అన్నారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం తరగతుల నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, సెప్టెంబర్ 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆన్ లైన్ విధానంలో వైద్య కళాశాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 5 ఎకరాలలో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేశామని, మొదటి సంవత్సర తరగతి విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఫర్నిచర్ హాస్టల్ వసతి త్రాగునీటి సరఫరా అధ్యాపకులు సమకూర్చడం జరిగిందని తెలిపారు. జిల్లాకు గుజరాత్ రాజస్థాన్ రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చి కళాశాలలో చదివేందుకు ఆసక్తి చూపారని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 8 నూతన వైద్య కళాశాలలో ప్రారంభించుకున్నామని, ఈ సంవత్సరం మరో 9 వైద్య కళాశాలలో ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు మెడిసిన్ చదవాలని, విదేశాల చదువుకు స్వస్తి పలికి,ఆరోగ్య తెలంగాణ రాష్ట్రం గా తీర్చిద్దేందుకు సీఎం కేసీఆర్ నాంది పలికారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సోంత నిధులతో మెడికల్ కాలేజ్ లను నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, మన వైద్య కళాశాలలో గుజరాత్, మహారాష్ట్ర నుంచి విద్యార్థులు రావడం మన ఖ్యాతికి చిహ్నమని అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య కళాశాలలో విద్య నేర్పేందుకు పూర్తిస్థాయిలో అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, మొదటి సంవత్సరపు తరగతుల నిర్వహించేందుకు అవసరమైన లెక్చరర్ ,హాల్స్, ల్యాబ్ మొదలగు ఏర్పాటు చేశామని అన్నారు.ఇప్పటికే కాలేజ్ లో మెడిసిన్ చదవడానికి 100మంది విద్యార్థులకు అడ్మిషన్లు జరిగాయని తెలిపారు. సెప్టెంబర్ 15న భూపాలపల్లి లో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో భూపాలపల్లిలోని హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని ఇందులో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే జడ్పీ చైర్ పర్సన్, మున్సిపల్ చైర్ పర్సన్, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. సెప్టెంబర్ 15న జరిగే ఈ మహెూత్తర సన్నివేశానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,విధార్థులు అందరూ రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజ్ దేవ్ డే, మెడికల్ సూపెరెండెంట్ నవీన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలాం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

60 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ములుగు

కలాం ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్లో వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అధ్యక్షతన బుదవారం జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధాన ఉత్సవానికి ఆయనతోపాటు జిల్లా విద్యాధికారి జి పాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా పూలదండ మెమొంటోలతో వైభవోపేతంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో కలాం ఫౌండేషన్ పేరుతో ఒక సామాజిక స్వచ్ఛంద సంస్థ ఉండడం గర్వకారణం అని అన్నారు. ఈ సేవా సంస్థకు కషిచేసిన వ్యక్తులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. నిరుపేదలకు ఉత్తములకు మారుమూల గ్రామాలలో వరద బాధితులకు కరోనా సమయంలో నిరుపేదలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదుకోవడం హర్షనియమన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారే ఎంపిక చేసి సన్మానం చేయడము గర్వించదగ్గ విషయమని తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్యలు నిస్వార్థంగా చేస్తున్న ఈ ఫౌండేషన్ ముందు భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యాశాఖలో ములుగు జిల్లా చేస్తున్న కషిని రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. గతంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలోనే ఐదవ స్థానంలో నిలవడం ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించడం ఉపాధ్యాయుల కషికి నిదర్శనం అని ఆయన కొనియాడారు. ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని వారి సేవలను గుర్తించి కలాం ఫౌండేషన్ సన్మానం చేయడము సంతోషకరమని ఈ సందర్భంగా డిఇఓ తెలిపారు. రానున్న రోజుల్లో కలాం ఫౌండేషన్కు తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా స్థాయి అవార్డులు తీసుకున్న ఉపాధ్యాయులను ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ కోశాధికారి గడ్డం వెంకటేశ్వర్లు సభ్యులు మక్బూల్ పాషా ఎండి సోహెర్ బాబా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అవార్డు గ్రహీత బాలాజీ రవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా స్థాయిలోని తొమ్మిది మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనను అంతమొందించాలి : ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-మంగపేట

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న కేసిఆర్ అరాచక పాలనను యువతే అంతమొందించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం మండలంలోని మల్లూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ అధ్యక్షతన యువజన నాయకుల విస్తృ స్థాయి సమావేశం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడగానే ఓట్ల కోసం ప్రజల దగ్గరకు వస్తున్న బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సేవకు అంకితమైన నాయకులను ఎన్నుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈప్రాంతంలో కురిసిన భారి వర్షాలకు దెబ్బతిన్న కాలువలకు గండ్లు పూడ్చకుండా, తెగిన రోడ్లకు మరమ్మత్తులు చేయించకుండా ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తుందని మండి పడ్డారు. ఈ ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత లేదని పేద ప్రజలకు మేలు చేఅవలనే ఆలోచనే కరువైందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకుంటేనే ఈరాష్ట్ర ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు సమిష్టి కృషితో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

ఉత్తమ గ్రామాలకు జిల్లా స్థాయి అవార్డుల పంపిణీ
అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న



నవతెలంగాణ-ములుగు

అధికారుల సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి ఉత్తమ ఫలాలు సాధించవచ్చునని అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 ఎంపికైన 16 ఉత్తమ గ్రామాల సర్పంచ్, కార్యదర్శులకు జిల్లా అదనపు కలెక్టర్ సన్మానం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత గహ మరుగుదొడ్లు, వ్యక్తిగత సోక్‌పిట్‌లు, డ్రెయిన్ ఎండింగ్ పాయింట్‌ల వద్ద సోక్‌పిట్‌ల నిర్మాణం, జీపీలో పారిశుద్ధ్య నిర్వహణ ఎస్ఎస్జి 2023 కింద మండలం నుండి సిఫార్సు చేయబడిన జీపీఎస్ మంచి స్కోర్లు సాధించినందుకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందని అన్నారు. ఇలాంటి ఉత్తమ ఫలితాలను ఆదర్శంగా తీసుకుని మరింత ముందుకు సాగాలని,ఉత్తమ గ్రామాల ఎంపికకు కషి చేసిన సిబ్బందికి సహకరించిన ప్రజాప్రతినిధులకు అదనపు కలెక్టర్ అభినందించారు.ఈ క్రింద తెలిపిన 16 గ్రామాలు కేంద్ర ప్రభుత్వము క్షేత్రస్థాయిలో పరిశీలను అధ్యయనంలో 2 వేల లోపు జనాభా కలిగిన గ్రామాలు కన్నాయిగూడెం మండలం ఏటూరు, మంగపేట మండలం ఏకే మల్లారం, ములుగు మండలం భూపాల్ నగర్, మహ్మద్ గౌస్ పల్లి, వెంకటాపూర్ మండలం నర్సాపూర్, 2 వేల పైన నుండి 5 వేల లోపు జనాభా కలిగిన గ్రామాలు ములుగు మండలం పత్తిపల్లి, జంగాలపల్లి, ములుగు, వెంకటాపురం మండలం వెంకటాపురం, సురవీడు, వెంకటాపూర్ మండలం వెంకటాపూర్, వాజేడు మండలం మురుమూరు, ఏటూర్ నాగారం మండలం ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలం చల్వాయి,మంగపేట మండలం కమలాపూర్ తాడ్వాయి మండలం కామారం, ఉత్తమ గ్రామాలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులను అధికారులు శాలువా మెమొంటోలతో సత్కరించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ నాగపద్మజా, సీఈఓ ప్రసూన రాణి, డిపిఓ వెంకయ్య, జెడ్పిటిసిలు హరిబాబు, పాయం రమణ, డిఎల్పిఓ, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఎస్బిఎం షర్ఫోనీస తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భూములను కబ్జాల నుండి రక్షించాలి

బీఎంఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణి భూములను అధికార అండదండలతో కబ్జా చేస్తున్న నాయకుల నుండి కాపాడాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అధికార బీఆర్ఎస్, టీబీజీకేఎస్ లతో అంట కాగుతూ తీసుకుంటున్న అనేక చర్యలపై , క్వార్టర్ల కౌన్సిలింగ్ విధానం తదితర విషయాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టడం, బుధవారం నుండి మూడు రోజులపాటు కార్యాచరణ ప్రకటించారు. అందులో భాగంగా బుధవారం శ్రీనివాస్ నేతత్వంలో భూపాలపల్లి డివిజన్‌లోని వివిధ గనులపై ఆయా గనుల నాయకుల ఆధ్వర్యంలో కార్మికులకు నల్ల బ్యాడ్జీలు ధరింపజేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో సెప్టెంబర్ 15న నిర్వహించ తలపెట్టిన క్వార్టర్స్ కౌన్సిలింగ్ విధానం లోపభూయిష్టంగా ఉందని , దానిని అడ్డుకొని తీరుతామని , సరైన రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించుకుంటే లేకుంటే బాధిత కార్మిక కుటుంబాలతో కౌన్సిలింగ్ నుఅడ్డుకుంటామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా 13 న గనులు/డిపార్ట్ మెంట్ లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన.14 న జనరల్ మేనేజర్ కి మెమోరాండం సమర్పించుట.15 న క్వార్టర్స్ కౌన్సిలింగ్ బహిష్కరణ, జి.ఎం. ఆఫీస్ ముందు ధర్నా.... కార్యక్రమాలను విజయవంతం చేయాలని అప్పానికార్మికులకు పిలుపునిచ్చారు. ఈ నిరసనల కార్యక్రమం కేటికే-1 లో వి.సుజెందర్ ,అల్లం శ్రీనివాస్,కే..భాస్కర్, రమేష్ ల ఆధ్వర్యంలో, కేటికే-5 లో గట్ల మల్లారెడ్డి,రఘుపతి రెడ్డి,పని రమేష్, కొత్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో కేటికే-6 లో పంద్రాల మల్లయ్య,నర్సింగరావు, జనార్దన్, బత్తుల స్వామి ఆధ్వర్యంలో, కేటికే ఓసి త్రీ, లాంగ్ వాల్ ప్రాజెక్టులో రెణికుంట్ల మల్లేష్,కడారి శంకర్, యూసుఫ్, నారాయణ,అడప రాజు, ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో , కేటికే ఓసి 2 లో అప్పాని శ్రీనివాస్, రాజిరెడ్డి, రగుపతి రెడ్డి, సదానందం, దామోదర్ ,లక్ష్మణ్ ,మధుకర్, మొగిలి ఆధ్వర్యంలో జరిగింది.

బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామానికి చెందినటువంటి యూత్ కాంగ్రెస్ నాయకులు మహాదేవ పూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం లిఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చేర్ పర్సన్ జక్కు శ్రీ హర్శినీ రాకేష్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ యూత్ కాంగ్రెస్ నాయకులకుబుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొగుల మదు నేత, అమురాజీ .సాగర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీకి శ్రీదర్ బాబు గెలుపు కోసం ఎంతో చేశాం కానీ గుర్తింపు లభించలేదు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్టమధుకర్ చేస్తున్న అభివధి సంక్షేమ కార్యక్రమాలు చూసి బి ఆర్ ఎస్ పార్టీ లో మా నాయకుడు పి ఏ సి ఎస్ చేర్మన్ చల్ల తిరుపతి రెడ్డి గారి సమక్షంలో మా కుదురుపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులం బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారి గీత, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల యూత్ అధ్యక్షులు అలిం ఖాన్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, యూత్ అధ్యక్షులు రేవెళ్ళి రాజశేఖర్, లడ్డు, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మడలం బొమ్మపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండం నరేందర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలోలి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈసందర్భంగా పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారి గీత, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల యూత్ అధ్యక్షులు అలిం ఖాన్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, యూత్ అధ్యక్షులు రేవెళ్ళి రాజశేఖర్, లడ్డు, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవుల రాజేందర్, ఉపాధ్యక్షులు అంబాల రాజబాబు, ప్రధాన కార్యదర్శి రేవల్లి లక్ష్మణ్, అధికార ప్రతినిధి పసుల నరేష్, కార్యదర్శి డి బాపుల ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, రైతుబంధు అధ్యక్షులు మర్క రాము గౌడ్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూలం మల్లయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షులు జైపాల్‌నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కోర్లల్ల శ్రీనివాస్, జాడి రాజేష్, తెలంగాణ కళాకారుడు కొండెంగల రాజమల్లు, తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు నిరాహార దీక్షలను చేపట్టారు. రిలే దీక్షకు ఎం ఎస్ పి సీనియర్ నాయకులు బొల్లి బాబు , మందల రవీందర్ రెడ్డి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్గీకరణ చేయకుండా మాదిగలను ఇంకా మోసం చేస్తే బీజేపీ నాయకులను మాదిగ వాడల్లో తీరుగానియ్యం అని హెచ్చరించారు. పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి బిజెపి తన చిత్తశుద్ధి చాటుకోవాలనివారు డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లు పెట్టకపోతే రానున్న ఎన్నికల్లో బిజెపికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్, ఎమ్మెస్ పి కాటారం డివిజన్ ఇంచార్జ్ చంద్రగిరి అశోక్, ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కాల్వ రాజేందర్ ,ఎంఎస్పి నాయకులు ఓనపాకల కుమార్, మడిపల్లి సుమన్, కాల్వ రమేష్ , ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కళ్లపల్లి కుమార్, చిలివేరి కార్తీక్, కనకం దినేష్ ,ఎమ్మెస్ పి మోరంచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య , మరెపల్లి దిలీప్ ఎమ్మార్పీఎస్ నాయకులు చందు, అజయ్, విష్ణు అజయ్ హర్షిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి





సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్

నవతెలంగాణ -మహాముత్తారం

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అడప సంతోష్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ఐ రెడ్డి జయప్రభ రెడ్డి మాట్లాడుతు. అంగన్వాడీ లడిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, కనీస వేతనం 26 వేల వరకు ఇవ్వాలి, పెన్షన్ ఐఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి,. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలి, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్లకు రూ 5 లక్షలు చెల్లించాలి, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలి, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల వరకు చెల్లించాలని, రాష్ట్ర, కేంద్రం చెప్పే అంత వరకు ఈ సమ్మె ను ఉదతం చేస్తమని అన్నారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మల్హర్‌రావు:

అంగన్ వాడిల,ఆయాల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి మూడోవరోజుకు చేరుకొంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలోని తాడిచెర్ల,కొయ్యూర్ సెక్టార్ల అంగన్ వాడి టీచర్లు,ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని,కనీస వేతనం రూ.26 వెలు ఇవ్వాలని, రిటైర్డ్ బెనిఫిట్ టీచర్ కు రూ.10 లక్షలు,ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ వర్తింపజేయాలని,హెల్త్ కార్డు రూ.5 లక్షలు ఇవ్వాలని,జీతంలో సగం పెంచన్ ఇవ్వాలని,పెండింగ్ బిల్లులు,టిఏ డిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు జయప్రద, అరుణ,రమాదేవి,పద్మ, అన్నపూర్ణ,వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి నిరవధిక సమ్మెకు బుధవారం డివైఎఫ్ఐ జిల్లాప్రధాన కార్యదర్శి ఆత్మూర్ శ్రీకాంత్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగనవాడి ఉద్యోగులకు కల్పించడం లేదు. అన్నారు రాష్ట్ర కేంద్రంలో చెప్పే అంత వరకు ఈ సమ్మె ను ఉదతం చేస్తమి అన్నారు ఈ కార్యక్రమం లోమహాదేవపూర్ పలిమల మండలాలఅంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-ములుగు

ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఏలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని జాకారం సోషల్ వెల్ఫేర్ కళాశాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు బుధవారం టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ కళాశాల జాకారం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లైన ఎటువంటి శరతులు లేకుండా భేషరతుగా ఔట్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం,సమాన పనికి సమాన వేతనం, రెగ్యులర్ చేసేంతవరకు టైం స్కేల్ ఇవ్వడం,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగా హెల్త్ కార్డులు ఇవ్వడం,ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను వెంటనే రద్దు చేయాలి, ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్డబ్ల్యూ ఆర్ఎస్.జాకారం, కళాశాల అవుట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగలు జాటోత్ జగన్,రికార్డు అసిస్టెంట్ -రజిత, అటెండర్ స్వామి,ఎలక్ట్రీషన్ సుదర్శన్,వాచ్ మెన్ కష్ణ-1,వాచ్ మెన్ దినేష్ -2,ల్యాబ్ అసిస్టెంట్ బి రవి,మొదలైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

అగ్రకుల పార్టీలపై ధర్మసమాజ్ పార్టీ ధర్నా

వివిధ పార్టీల దిష్టిబొమ్మల దగ్ధం

నవతెలంగాణ-గణపురం



మండలం కేంద్రం లో ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహారాజ్ అదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని 7 అగ్రకుల రాజకీయ పార్టీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు కండె రవి మాట్లా డుతూ ఏడు శాతం లేని అగ్రకులాలు 7 పార్టీలకు అధినాయకత్వం వహించడం ఏమి టని ప్రశ్నించారు. 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు ఆ పార్టీల అధినాయకత్వాన్ని వారి చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు బీసీ, ఎస్సీ ,ఎస్టీల రాజ్యాధికార సాధన జేఏసీ , ఆధ్వర్యంలో అగ్రకుల రాజకీయ పార్టీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశామన్నారు. రాష్ట్రంలో 93 శాతం బీసీ, ఎస్సీ ఎస్టీలు ఉండగా7 శాతం లేని అగ్రకుల 7 రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్ బిజెపి. కాంగ్రెస్. టీజేఎస్. వైఎస్ఆర్టిపి. మరో రెండు పార్టీల వైఖరి పూర్తిగా సామాజిక న్యాయ సూత్రానికి భారత రాజ్యాంగ సమానత్వ భావనకి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు ఏడు పార్టీలు వైఖరిని ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన బీసీ, ఎస్సీ ,ఎస్టీ ప్రజలను అన్ని సామాజిక సంఘాల నాయకులతో ధర్మ సమాజ్ పార్టీకలిసి ఏడు శాతం ఉన్న అగ్రకుల రాజకీయ పార్టీలు చేస్తున్న ద్రోహాన్ని ప్రజల ముందు ఎండగడతామన్నారు. సామాజిక క్రిమినల్స్ గా ,సోషల్ టెర్రరిస్టులుగా ,ప్రజల ముందు దోషులుగా నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో , మండల ప్రచార కమిటీ కోగిల జితేందర్ కుర్రీస్వామి, ఇంజపెల్లివిక్రమ్, పోనగంటి సతీష్ దౌడు చంటి,శ్రీకరణ్, కండెరవి, తదితరులు పాల్గొన్నారు .

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి సర్వే

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో బుధవారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహారావు గణపురం సొసైటీ చైర్మన్ పో రెడ్డి పూర్ణ పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యం లో ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ప్రతి ఇంటి ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకుంటూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గంలో చేసే అభివద్ధిని తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మరింత అభివద్ధి చేసుకోవటం కోసం కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామంచ భద్రయ్య, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, నాయకులు గంధం ఓదాకర్ రామంచ చంద్రయ్య, ఈర్ల సారయ్య,కాళ్ళ రంగయ్య, బొబ్బల సాంబయ్య, కన్నయ్య,శివరాత్రి గణేష్,గంధం విజేందర్,మంద రాజు,కాసర్ల రాజు,పక్కల భద్రయ్య, ఈర్ల రాజకుమార్, ఓదెల రమేష్, అన్న రమేష్,చెన్నపురి మల్లయ్య, జగ్గా కష్ణ, పెరుమాళ్ళ రాజయ్య, గంధం చంద్రమౌళి, రాయగోళ్ళ, గంధం సంతోష్, మోటపోతుల అశోక్,మంద రాము, ఆశాడుపు సునీల్, మినుగు అశోక్, చెన్నపురి రాకేష్, చెన్నపురి రాజు,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఒప్పంద ఉద్యోగుల భిక్షాటన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యాశాఖలో పని చేస్తున్న 'సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గత 13 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష బుధవారం కొనసా గింది. ఈసందర్భంగా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా జాక్ ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ.. విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తూన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. అన్ని అర్హతలు ఉండి గత 16 సంవత్సరాలుగా విద్యాశాఖలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్టు విధానంలో తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులలు స్పందించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం" అమలు చేయాలని కోరారు. పీఈటి ల సంఘము అధ్యక్షులు రఘు, సంబమూర్తి, ప్రసాద్, ప్రతాప్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షా జాక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, మహేందర్, చల్ల సునీత, చంద్రకళ, కార్యవర్గ సభ్యులు, సుదర్శన్,సంపత్, చంద్రమౌళి, కుమార్, హరీష్, రాజు, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు 10 రోజు బుధవారం రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు రోజుకో పద్ధతిలో నిరనలో భాగంగా ఈ రోజు వినూత్నంగా అర్ధనగ్న, శీర్షాసన ప్రదర్శనలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ రవి పాల్గొని మాట్లాడుతూ ఉద్యమానికి కార్యరూపం దాల్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు శుభ అభినందనలు తెలియజేస్తూ మీకందరికీ న్యాయం జరిగేంతవరకు ఇదే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచిస్తూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆదర్శ పాఠశాల జవహర్ నగర్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ వారి సంఘం తరపున రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఆర్థిక సాయం చేసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. జిల్లా పీఈటీల అధ్యక్షులు సంగ చేరాలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే సమాన పనికి సమాన వేతనం వెంటనే ఇవ్వాలని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.అనంతరం జిల్లా ఉన్నతి ప్రోగ్రాం డిఆర్పిలు బి.జయరాం, వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకంగా పని చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తమ మద్దతు తెలిపారు. టిటియు భాద్యులు ఇ జగన్ కుమార్, పి సతీష్ కుమార్, ఆర ఎస్.స్వామిలు పాల్గొని మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఇప్పుడిప్పుడే మొదలైన ఫేస్ రీకగ్నిషన్ సిస్టం ద్వారా పిల్లల మరియు ఉపాధ్యాయుల రిజిస్ట్రేషన్లు స్తంభించాయని, భవిష్యత్తులో ఇంకెన్నో పనుల పైన ప్రభావం చూపెడుతుంది కాబట్టి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, నీలం బాబు, దేవేందర్, రమేష్, రాంబాబు, అనిత, తిరుమల, కళ్యాణి, స్వాతి, రాజేశ్వరి, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, పిటిఐలు, మెసెంజర్లు, తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మానసిక ప్రశాంతత ఆధ్యాత్మిక చింతనతోనే సాధ్యమని ఆ దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్థంభ పున: ప్రతిష్టాపన ఉత్సవంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు జక్కు రాకేష్, ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ధ్వజస్థంభ పున:ప్రతిష్టాపన అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జెడ్పీ చైర్మన్‌కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని, ఆధ్యాత్మికత పెంపొందించాలనే ఆలోచన చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని, దూపదీప నైవేద్యాలతో నిత్య పూజలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు మంథని నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ 8
హనుమకొండ
బుధవారం || సెప్టెంబర్ 13, 2023 || www.navatelangana.com

గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో పలు గృహాలకు భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గృహాలు లేని ప్రతి నిరుపేదకు గృహలక్ష్మి పథకంలో ఇండ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.కావలసిన వారందరూ దరఖాస్తు చేసుకుంటే వెనువెంటనే ఇండ్లు మంజూరు చేస్తారన్నారు. ఎంత వేగంగా నిర్మాణ పనులు చేస్తే అంతే తొందరగా బిల్లులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలోపెరుమాండ్ల బిక్షపతి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ అంకుష్,నాగేల్లి రాజు,దయ్యాల రమేష్,భాషబోయిన సదానందం తదితరులు పాల్గొన్నారు.

రాజు మృతికి కారణం మున్సిపల్ అధికారులే : జంగా



నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజు మంగళవారం విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిన తర్వాత కూడా తిరిగి రాత్రి మరల నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులువిధులకు పంపి రాజు మరణానికి కారణమయ్యారని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజు మంగళవారం రాత్రి ఒక అపార్ట్మెంట్లో దోమల మందు కొడుతూ శ్వాస ఆడక పోవడంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను ఎంజీఎం మార్చురీ వద్ద జంగారాఘవరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, కంటెస్ట్ కార్పొరేటర్లు రహత్ పర్వీన్, సందేల విజయకుమార్, గులాం రబ్బాని, అస్గర్, జమీరుద్దీన్, వీరమని, కడారి అశోక్, రతన్ బ్రహ్మ, ఇసాక్, ముస్తఫా పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మీ వర్తింపచేస్తాం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-డెస్క్

నిరుపేదలకు సంంతింటి కల నెరవేర్చేలా అర్హులందరికీ గృహ లక్ష్మీ పథకం వర్తింప చేస్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల, పట్టణ కేంద్ర అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో అప్లై చేసుకున్న ప్రతి ఒక్క నిరుపేదకు గృహలక్ష్మీ పథకం వర్తింప చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలను విని ఎవరు మోసపోవద్దని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకంతో నిరుపేదల సంతింటికల నెరవేర్చేలా కృషి చేస్తున్నడం అభినందనీయమని అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని చేసుకుని పనులు ప్రారంభించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ,మున్సిపాలిటీ వార్డు అధికారులు గృహ లక్ష్మి పొందిన లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం అయ్యేలా పర్యవేక్షించాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ పాలకవర్గానికి అభినందనలు

పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివద్ధిలో వ్యవసాయ మార్కెట్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చి అభివద్ధి పరచాలని గత పాలకవర్గం కంటే నూతన పాలకవర్గం మరింత అభివద్ధిలో దూసుకెళ్లేలా అందరితో కలిసి వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పుష్పగుచ్ఛంతో అభినందనలు, కతజ్ఞతలు తెలుపుతూ మార్కెట్ అభివృద్ధికి, ఆదాయ వనరుల పెంపునకు అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ నిప్పని సత్యనారాయణ దంపతులు ,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

15న బీజేపీ ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-డెస్క్

సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఈనెల 15న భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు రావు పద్మ అన్నారు. బుధవారం పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ లు ప్రసాద్, రతన్ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ 17న అధికారికంగా ప్రభుత్వమే విమోచన దినాన్ని జరపాలని నాటి ప్రభుత్వాన్ని నిలదీసిన నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ సెప్టెంబర్ 17న విమోచనదినంగా ప్రకటించకుండా కాసిం రాజ్వి అనుచరులకు భయపడుతూ 9 ఏళ్ళైనా విమోచన దినోత్సవం నిర్వహించకపోవడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సీఎం నియంత పోకడలతో రాష్ట్రాన్ని భ్రష్టుపడుతున్నారని అందుకు కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఈ నెల 15న హైదరాబాదు నుండి హనుమకొండ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి పరకాలకు సాయంత్రం చేరుకొని మొదటగా అమరదాముకు వెళ్లి అమరులైన వారికి నివాళులర్పించి అనంతరం సభ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఈ బైక్ ర్యాలీని అధిక మొత్తంలో నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ మురళీధర్‌గౌడ్,డాక్టర్ విజయ చందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ కాళీ ప్రసాద్, ఆర్పి జయంతిలాల్, రాజావీర్,గురు ప్రసాద్, మార్త బిక్షపతి, మేఘనాథ్, ఎర్రం రామన్న, నిరంజన్, కౌన్సిలర్ పూర్ణచారి, రాజభద్రయ్య, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

16న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 16న వరంగల్ ములుగు రోడ్‌లోని ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి మానుపాటి మల్లయ్య తెలిపారు. జియో హనుమకొండ కంపెనీలో 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్‌మేలా నిర్వహించబడునని అన్నారు. అభ్యర్థుల వయసు 18నుండి 30 ఏళ్ల మధ్య గల నిరుద్యోగ యువతి, యువకులు అర్హులని తెలిపారు. రూ.12వేల నుంచి రూ.15వేలకు పైగా వేతనం పొందవచ్చునని అర్హత, ఆసక్తి గల యు వత విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఉదయం 11 గంటలకు హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9848895937లో సంప్రదించాలన్నారు.

నల్ల బ్యాడ్జీలతో టీడీపీ శ్రేణుల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్‌లు ధరించి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి.రహీమ్ ఆధ్వర్యంలో హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ క్రాస్ టీవీ టవర్ దగ్గర గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మీద అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా అక్రమంగా అరెస్టు చేయడం జగన్ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వంలో ఇంతకుముందు ఆర్థిక కార్యదర్శిగా పనిచేసిన అధికారి కూడా నిధుల పంపిణీ విషయంలో ఏ ముఖ్యమంత్రికి పాత్ర ఉండదని ఆ కార్యక్రమం అంత అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుందని అటువంటప్పుడు చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం విచారకరమని రహీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నేతలు మామిండ్ల రాములు, దుబ్యాల కృష్ణ, కలమాల మహేందర్, రవీందర్ గుప్త, శేషాద్రి, యాకుబ్, జయశంకర్, సురేష్, బైరపాక ప్రభాకర్, కొంగర ప్రభాకర్,కిన్నెర సుధాకర్, బింగీ మల్లేశం, కటక్ కుమారస్వామి, గొల్లపల్లి ఈశ్వర చారీ తదితరులు ఉన్నారు.

మాట నిలుపుకోవడంలో ప్రభుత్వం విఫలం : రాగుల రమేష్



నవతెలంగాణ-ఐనవోలు

అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి సమ్మె ప్రారంభించారు. మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ గత 48ఏళ్లుగా అంగన్‌వాడీ ఉద్యోగులు పేద ప్రజలకు సేవ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనాల్ని అమలు చేయడంలో కార్మిక చట్టాల్ని అమలు పరచడంలో మొండిగా వ్యవహరిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని తీవ్రంగా ఆయన విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పోరాటం చేసే యూనియన్లను కాదని తమకు అనుకూలమైన యూనియన్లతోటి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల మీద మొక్కుబడిగా చర్చలు జరిపి అంగన్వాడిల డిమాండ్లకు సంబంధంలేని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10లక్షలు,హెల్పర్స్‌కు రూ.5లక్షల అందించాలని డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్లో కేంద్ర ప్రభుత్వం మినీవర్కర్లకురూ.1250లు, హెల్పర్స్ కు రూ.750 లు పెంచిందని పెంచిన వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తోసహా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనులను అంగన్వాడీ ఉద్యోగులకు చేయించరాదని వారి దోషాలు కాకుండా కార్మికచట్టాల ప్రకారం ఇవ్వాలని కోరారు. రూ.2 లక్షల ప్రమాద బీమా ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం అంగన్వాడి ఉద్యోగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా సెప్టెంబర్ 14వ తేదీన ఐసిడిఎస్ సిడిపిఓ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్నామని ధర్నాలను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, అంగన్వాడి నాయకులు పి.రమాదేవి, సమ్మక్క, రాజేశ్వరి, ఎస్ నిర్మల, బి హైమావతి, బి శ్రీలేఖ, ఎస్ విజయ, పి అనసూయ, సరళ, వాణి, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



భీమదేవరపల్లి : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి బేసిక్‌పే అమలు చేయాలని మండల తెలంగాణ జేఏసీ చైర్మన్ డేగల సారయ్య అన్నారు. మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది సమ్మెకు టీజేఏసీ చైర్మన్ డేగల సారయ్య సంఘీభావం తెలిపారు సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా పేరు మార్చిన ప్రభుత్వం ప్రభుత్వంలో భాగం చేసి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో హామీ ఉద్యమ నాయకుడిగా హామీ ఇచ్చిన సీఎం నేడు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు ఆడబిడ్డల ఉసురును పోసుకోవద్దని ప్రభుత్వానికి హితవు చెప్పారు పనికి తగ్గట్టు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ప్రజాశక్తిని మించిన శక్తి సమాజంలో ఏదీ లేదన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లంపల్లి ప్రకాష్, జమున, నాంపల్లి శోభారాణి, లక్ష్మి, పెనాల శోభారాణి, నిర్మల, విజయ, ప్రమీల, సుమలత, మంజుల , స్వరూప, తిరుమల, పద్మ, టీచర్లు పాల్గొన్నారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

సెప్టెంబర్ 18 నుండి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలోనే చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ లేనందువలన పార్లమెంట్లో, రాష్ట్రాల శాసనసభలలో బిసిల ప్రాతినిథ్యం నామమాత్రంగానే ఉందని ఫలితంగా బీసీల సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకునే అవకాశమే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లయినా దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలన్నింటిలో తీరని అన్యాయమే జరిగిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల మోడీ పాలనలో బిసిలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం, బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించకపోవడం, బిసి కుల గణన చేపట్టకపోవడం బిసిల ఎడల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో రుజువవుతున్నదన్నారు. పార్లమెంటు కు కొన్ని శాసనసభలకు కలిపి జమిలి ఎన్నికలు జరపాలని ఆలోచిస్తున్న నేపథ్యంలో జరుగుతున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో బిసిలకు చెందిన ఎంపీలు సమైక్యంగా ఉండి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడితేవాలన్నారు . ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిచో రాబోవు ఎన్నికలలో పాలకులకు బిసిలు తగిన గుణపాఠం చెబుతారని వెంకట్రాములు హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఆత్మకూర్ గ్రామపంచాయతీ ఎన్నిక



నవతెలంగాణ-ఆత్మకూర్

అభివృద్ధిపథంలో నడుస్తున్న మేజర్‌గ్రామ పంచాయతీ ఆత్మకూర్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ హనుమంతరావు ఉత్తమ రాష్ట్ర అవార్డుకు ఎంపికైన ఆత్మకూరును ప్రకటించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామంలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు,కూరగాయ తోటలు, తడి- పొడి చెత్త వేరు చేయడంతో పాటు, మురికినీటి కాలువల చివరిలో కూడా సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటుతో పాటు నూతన గ్రామ పంచాయతీ భవనం, గ్రామ పంచాయతీ కాంప్లెక్స్, సేంద్రియ ఎరువుల తయారీ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత,శానిటేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై నాలుగు సార్లు సర్వే బృందాలు పరిశీలించాయి. అనంతరం థర్డ్ పార్టీ టీం ముమ్మర పరిశీలన అనంతరం ఈ రాష్ట్రస్థాయి అవార్డుకు సిఫారసు చేసిందని తెలిపారు. ఆత్మకూరు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైనందుకు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ చేతన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి వర్షం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర రాజధాని లోని రాజేంద్రనగర్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డు అందుకోనున్నారు.

ఫలించిన సర్పంచ్ పర్వతగిరి రాజు శ్రమ



ఆత్మకూర్ సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుండి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఉదయం గ్రామంలో సైడ్ డ్రైనేజీ శుభ్రపరచడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించేశారని గ్రామస్తులు అంటున్నారు. అనంతరమే గ్రామాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అధికారులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చే స్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గ్రామస్తులు అంటున్నారు.

కనుల పండువగా చందనోత్సవం - భక్తిశ్రద్ధలతో గంధం లేపన





నవతెలంగాణ-కాజీపేట

ఆసియాలోనే అతిపెద్ద ఆకుపచ్చ దర్గాక పేరుగాంచిన సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా ఉర్సుఉత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు జరగనున్న వేడుకలకు పలువురు పీఠాధిపతులు, భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. వారి సౌకర్యా ర్థం కోసం రాష్ట్ర ప్రభుత్వం, ఉత్సవ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు, దర్గా కాజీపేటలోని హాజరత్ సయ్యద్‌షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాలు సందల్ ఊరేగింపులో అర్ధరాత్రి కన్నుల పండుగ జరిగింది. సాంప్రదాయం ప్రకారం బియాబాని కుటుంబానికి చెందిన మహిళలు, ముస్లిం మత పెద్దలు దర్గాలోని జాగీర్ (బడేపర్) లో బుధవారం ఉదయం నుంచి భక్తిశ్రద్ధ లతో, సుగంధద్రవ్యాల నుంచి గంధం తీసి వెండి గిన్నెలో భద్రపర్చారు. దర్గా బడేఘార్ లో దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా ఆధ్వర్యంలో పలు దర్గాల పీఠాధిపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా-పీఠాధిపతి కుస్రు పాషా గంధంతో ఉన్న వెండి గిన్నెను దర్గాకు తీసుకు వెళుతుండగా గిన్నెను తాకేందుకు భక్తులు పోటీ పడ్డారు. అర్ధరాత్రి రాత్రి 11 గంటలకు ప్రారంభమై ఒంటిగంట వరకు పోలీసుల బందోబస్తు మధ్య కొనసాగింది. డప్పు చప్పుళ్లు, పకీర్ల హవ్వాలి భజన కీర్తనలు, యువ కుల నత్యాల మధ్య దర్గా ప్రాంతం మార్మోగింది. అర్ధరాత్రి తర్వాత గంధంతో దర్గాకు చేరుకున్న పీఠాధిపతి ఖుస్రూ పాషా దర్గాలోని సమాధికి గంధలేపనం చేసి పుల్‌బాదర్ కప్పి ప్రత్యేకప్రార్థనలు చేశారు. దేశ విదేశాల నుంచి తరలివచ్చిన పీఠాధిపతులు, మత పెద్దలు, సూఫీలు, హవ్వలి భక్తులు పాల్గొన్నారు. అనంతరం దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషాదర్గా ఉత్సవాలను ప్రారంభమైనట్లు ప్రకటించారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాజీపేట ఎసిపి డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో కాజీపేట సీఐ సార్ల రాజు బారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు కల్పిస్తూ భోజన సదుపాయాలను, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రఖ్యాతిగాంచిన దర్గా ఉత్సవాలలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చరు.

నేడు ఉర్సు షరీఫ్ ...

దర్గా ఉత్సవాలలో భాగంగా గురువారం ఉర్సు నడుస్తుంది.అందులో ఖురాన్ పఠనం భావ్వాలి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. కాజీపేట పరిసర ప్రాంతాల నుండి ముస్లింలు పంక లను తయారుచేసి డప్పు చప్పుళ్ళమధ్య ర్యాలీ తో బయలుదేరి దర్గాలో పంకాలను సమర్పిస్తారు.

ప్రభుత్వ పథకాలా ? బీఆర్ఎస్ పథకాలా ? : బీజేపీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు , అన్నికులాలకు అమలు చేస్తున్న బంధు పథకాలను ప్రభుత్వ పథకాలుగా పరిగణించకుండా కేవలం బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పరిగణించే విధంగా పథకాలను అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను బడుగు బలహీన వర్గాలకు నిజమైన అ ర్హులకు అందేవిధంగా ప్రభుత్వం పనిచేయకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెంది న కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా పనిచేస్తుందని ఆయన ఆరోపిం చారు. ఇతర పార్టీలలో ఉన్న నాయకులను కార్యకర్తలను ప్రలోభ పెట్టి తమ పార్టీలోకి తీసుకునే విధంగా వారిని బ్లాక్ మెయిల్ చేసి మా పార్టీలోకి వస్తేనే పథకాలను మీకుఅందజేస్తాం లేదంటే మీకు పథకాలను వర్తింపజేయం అని బ్లాక్ మెయిల్ చేస్తూ వారి పార్టీలోకి వారిని తీసుకోవడం జరుగుతోందని ఆయన ఆరోపించారు. గ్రామ,మండల స్థాయిలో అధికారులు దారిద్ర్య రేఖకు ది గువ ఉన్న వారిని మాత్రమే పథకాలకుఅర్హులుగా ప్రకటించకుండా స్థానికనాయ కు లు, అధికార పార్టీనేతలకు,కార్యకర్తలకు మాత్రమే పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

మల్లికార్జునస్వామికి జలాభిషేక నైమిత్తికోత్సవం



నవతెలంగాణ-ఐనవోలు

ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం 12 నదుల నుండి, మూడు మహాస ముద్రాల నుండి తీసుకుని వచ్చిన జలాలతో స్వామి వారికి ద్వాదశ నదీ తీర్థ సంగ్రహణ సహిత జలాభిషేక నైమిత్తికోత్సవ కార్యక్రమం కోమళ్ళపెల్లి సంపత్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతరం మాసశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హెూమం,శ్రీ స్వామి వారి కళ్యాణం,ఒగ్గు పూజారులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దంపతులు, జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు దంపతులు, వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి దంపతులు, దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రత్ వినాయక్ జ్యోషి, నందనం భాను ప్రసాద్ శర్మ, నందనం మధు శర్మ, అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. దేవాలయ అవరణలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మాణం చేయుటకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. శ్రీ స్వామి వారి భక్తులు దాత రామ ప్రభాకర్ బ్రదర్స్ వరంగల్ వాస్తవ్యులు నిర్మిస్తున్నారు.

ఘనంగా మడేళేశ్వరయ్య బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడేళేశ్వరయ్య బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్లతో బోనాలు ఎత్తుకొని శ్రీ మడేళేశ్వరయ్య కి, మారెమ్మ, పోచమ్మ తల్లికి దూప దీప నైవేద్యాలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల కో కన్వీనర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ గణపతి రెడ్డి, కోడెపాక కరుణాకర్, సర్పంచ్‌లు ఊర రవీందర్ రావు, గూడెం కృష్ణమూర్తి, దురిశెట్టి రాజయ్య మహేందర్, వెంకటేష్, చంద్రమౌళి, దురిశెట్టి రవి, పోచనపెల్లి చంద్రమౌళి, సంపత్, విజయ్,ఉప్పుల వీరస్వామి, కుమారస్వామి,గొల్లపెల్లి శ్రీనివాస్, సంపత్ అలాగే కుల పెద్దలు, ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనడం భక్తిశ్రద్ధలతో ముక్కులు చెల్లించారు.

గుడుంబా పట్టుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులు



నవతెలంగాణ-ఆత్మకూర్

గుడుంబాతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని దాన్ని అరికట్టడంతోనే కుటుం బాలు బాగుపడతాయని యువత ముందుకు వచ్చారు. బుధవారం మండలంలోని అక్కంపేటలో అక్రమంగా గుడుంబా అమ్మకాల జోరుగా సాగుతుండగా అంబేద్కర్ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు.గుడుంబా అమ్మకు దారుల కేంద్రాలకు పోయి గుడుంబాను పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చి పట్టుకున్న గుడుంబాను అందించారు. సీఐ రవిరాజు గుడుంబా పట్టుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులను అభినందించారు. ఎక్కడ అక్రమాలు జరిగినా, గుడుంబా వ్యాపారులు, బెల్ట్ షాపుల నిర్వాహకుల సమాచారాన్ని అందించాలని సూచించారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా యువత అడ్డుకోవాలని సిఐ పిలుపునిచ్చారు.

మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమం



నవతెలంగాణ-సంగెం

మండలంలోని నార్లవాయి గ్రామంలో బుధవారం బిజెపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రభావశీల వ్యక్తులను కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 9 సం వత్సరాల సుపరిపాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని బీఆర్ఎస్ పార్టీ 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇప్పుడు ఎన్నికల ముందు గృహలక్ష్మి అంటూ ప్రజలను మభ్యపె డుతూ మోసం చేస్తున్నారని కానీ డబుల్ బెడ్రూం ఇండ్లు మాత్రం ఇస్తలేరని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీజేపీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి,జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి,మండల ప్రధాన కార్యదర్శులు కీసరీవీరయ్య,భూక్య వెంకన్న, ,యువర్ మోర్చా జిల్లా నాయకులు చంద్రమౌళి,సతీష్ శక్తి కేంద్ర ఇన్చార్యులు,గోనె ముకుం దం,పెండ్లి రమేష్ కొమ్మాలు,సారమ్మ,బూత్ అధ్యక్షులు లక్క శ్రీనివాసు,రాజన్ తదితర నాయకులు కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేస్తూ బల్దియా కార్మికుడి మృతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ప్రాంతం 60వ డివిజన్ వడ్డేపల్లి తెలంగాణ 80 అడుగుల రోడ్డులో నిర్మాణంలో ఉన్న అపార్టుమెంటులో అర్బన్ మలేరియా విభాగ ఒప్పంద కార్మికుడు ఎర్ర రాజు (42) దోమల నివారణకు ఫాగింగ్ చేస్తూ శ్వాస ఆడక అక్కడికక్కడే మతిచెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. హనుమకొండ లష్కర్సింగారానికి చెందిన ఎర్రణంలో ఉన్న అపార్టుమెంటులో ఫాగింగ్ చేసేందుకు వెళ్లారు. చుట్టూ గోడ లుండటంతో దట్టమైన పొగ వెలువడి, ఊపిరాడక కుప్ప కూలిపోయారు. ఒప్పంద ఉద్యోగ, కార్మిక ఐకాస ప్రతినిధులు, బయాలజిస్టు మాధవరెడ్డి తదితరుల సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. మతుని కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలఅని సీఐటీయూ జిల్లా నాయకుడు ఉప్పలయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి నాయుని రవి. జిల్లా గ్రేటర్ అధ్యక్షుడు నద్దునూ నూరి రాజేష్ కన్నా అర్బన్ మలేరియా దినసరి అధ్యక్షుడు ఆలు వా ల ఉపేందర్ డ్రైవర్ అధ్యక్షుడు పడాల రామ్మూర్తి సీఐటీయూ గ్రేటర్ ఉప్పలయ్యబొట్ల బిక్షపతి టిఎంఆర్పిఎస్ జవాన్ అధ్యక్షుడు మున్నంగిరఘు మట్టెడ అనిల్ కుమార్ బొక్క రాజేష్ అలువాల ఎల్లేష్ సీఐటీయూ గ్రేటర్ అధ్యక్షుడు బరుపట్ల మహేష్. మొదలగువారు పాల్గొన్నారు.

గంజాయి నుండి యువతను కాపాడాలి



నవతెలంగాణ-శాయంపేట

గ్రామాలలో మద్యంతో పాటు గంజాయి రవాణా చాప కింద నీరులా సాగుతోందని యువత గంజాయి మత్తుకు బానిసకాకుండా కాపాడాలని సిపిఐ మండల నాయకులు మారపల్లి క్రాంతికుమార్ కోరారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు గుడిసెల ప్రాంతంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత చదువుకోవాల్సిన వయసులో మద్యం మత్తులో తూగుతూ, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మద్యానికి తోడు గంజాయి గ్రామాల్లో వాడవాడకు గుప్పు మంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, ఇసాక్ అలీ, నసీం, సాంబయ్య, సమ్మయ్య, రాజు అంకుషావలి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు సీఐటీయూ సంఘీభావం

నవతెలంగాణ-సంగెం



మండలంలో సెప్టెంబర్ 11 నుండి చేస్తున్న అంగన్ వాడి నిరవదిక సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సిఐటియు మండల కన్వీనర్ దుపాకి రాజు మాట్లాడుతూ అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు రూ.26వేలు, పెన్షన్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు కార్మికులకు అండగా ఉంటూ కార్మికుల సమస్యలపై నిరంతరంపోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. అంగన్ వాడీ టీచర్స్, ఆయాలు 65ఏళ్లు ఉద్యోగం చేసి రిటైర్మెంట్ అయిన తర్వాత ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈసమ్మెలో ఓదెమ్మ, సత్యవతి,వనజ,నీరజ,వినోద, కొమరమ్మ మమత,విజయ,ప్రేమావతి సరూప, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రూ.75వేల విలువైన ఆభరణాలు అపహరణ
విచారణ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఖానాపురం

తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి బం గారం చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చసుకుంది. ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివ రాల ప్రకారం మండల కేంద్రంలోని మండవ పద్మా వతి భర్త ప్రసాదరావు మంగళవారం ఇంటికి తాళం వేసుకొని తమ కూతురు కళ్యాణి ఇంటికి వెళ్లారు. తి రిగి బుధవారం ఉదయం 6 గంటలకు ఇంటికి వచ్చి పరిశీలించగా ఇంటి తాళం, ఇంట్లో ఉన్న బీరువా ని పగలగొట్టి ఉండడాన్ని గమనించి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా బీరువాలో ఉన్న రెండుఉంగరాలు చెవికమ్మలు సుమారు తులము న్నార బంగారం చోరీ అయినట్లు గమనించారు. బంగారం విలువ సుమారు 75 వేలుఉంటుందని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శివతాండవంతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

సంఘీభావం తెలిపిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బుధవారం సందర్శించి సమగ్ర శిక్ష ఉద్యోగులను ఈ ప్రభుత్వానికి ఎందుకు మనసుకు రావడం లేదో అర్థం కావడం లేదని గంటలో ఉద్యోగులను చేయవచ్చుని ఎన్నో వాగ్దానాలతో గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తూ ధమన నీతిని అవలంబిస్తుందని రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ నాని అధికారంలోకి రాగానే మొదటి అంశంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. మీరు ఈ నిరంకుశ ప్రభుత్వంలో ఏ విధంగా కష్టాలు అవలంబిస్తున్నారో తమకు పూర్తిగా తెలుసని మీ ఉద్యోగాలను రెగ్యులర్ చేసే బాధ్యత మాదేనని భరోసా కల్పించారు. దీక్షా శిబిరాన్ని రేవంత్ రెడ్డి తో సందర్శించిన వారిలో హన్మకొండ జిల్లా టిపిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ డిసిసిబి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, నాయకులు డాక్టర్ పరంజ్యోతి, పెరుమాండ్ల రామకష్ణ ,సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని హన్మకొండలో సమగ్రశిక్ష ఉద్యోగులు బుధవారం శివుని వేషాధారణతో ఉద్యోగి రారాజు శివతాండవంతో వినూత్న రీతిలో ప్రభుత్వం స్పందించాలని నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగ సంగం పిలుపుమేరకు హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలిచర్ల శ్రీనివాస్, కే శ్రీనివాస్ శశిధర్, స్వాతి, శ్రీధర్ గౌడ్ ల ఆధ్వర్యంలో మలి విడత ఎనిమిది రోజులుగా హనుమకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇదే సందర్భంలో బిక్షాటన చేసారు. కార్యక్రమంలో నాయకులు డిపిఓ స్టాఫ్, జిల్లా, మండల, పాఠశాల స్థాయి సమగ్రశిక్ష ఉద్యగులు కనకయ్య, మనోజ, స్వాతి , రనూప, రేవతి, యాదగిరి, రాజు, నరేశ్, పబ్బు రాజు, షఫి, రాంప్రసాద్, నరేశ్, రాజ్ కుమార్, సుద్దాల ఆనందం, ఉమ, హిమాసాగర్, తదితర నాయకులు, జిల్లాలలోని వివిద మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గోన్నారు.

ఉపాధ్యాయుడు దామోదర్‌కు కీర్తి పురస్కారం

నవతెలంగాణ-పర్వతగిరి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాద్ వారు మండలంలోని గోపనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మేకిరి దామోదర్‌కు బైరగోని మల్లయ్య గౌడ్ స్మారక కీర్తి పురస్కారంతో పాటు రూ.5116నగదు బహుమతిని అందజేశారు. విశ్వవిద్యాలయంలోని ఎన్.టి.ఆర్. కళా ఏర్పాటు చేసిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ తంగెడ కిషన్ రావు, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయ ఛాన్సలర్ ప్రొఫెసర్ఎస్.జయరామరెడ్డి ల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజ మహేష్, ఉప సర్పంచ్ సూర అశోక్, ఎంపిటిసి సూర రమేష్, హెచ్ఎంలు పూర్ణచందర్ రావు, లింగమూర్తి, ఉపాధ్యాయులు ప్రణయ్ కుమార్, కరుణాకర్, శ్వేత, శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, ఫరీద్, కుమారస్వామి, సదానందం, శ్రీధర్ అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని గ్రామ ఇంచార్జీ లు సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు, బాల్నే వెంకటరాజు లు అన్నారు. మండలం లోని నారాయణపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. బుధవారం పర్వతగిరి మండలంలోని నారాయణపురం గ్రామంలో బి అర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన బొమ్మెర ఎకాంతం ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, బిఆర్ ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి , మాజీ సర్పంచ్, రామ్మోహన్ సర్పంచ్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కందికట్ల ప్రవీణ్, మూడు రమేష్, కందికట్ల స్కైలాబ్ బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని భట్టు తండా 2లో ఇంచార్జీ లు జీడి గట్టయ్య,గోపగాని రాజు గౌడ్ ఆధ్వర్యం లో అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భట్టు అమ్మిఉపసర్పంచ్ అసావత్ సరోజ,ఎంపిటిసి లావణ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు అస్సావత్ రవి,నాయకులు సుమన్, గణేష్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జరిగే అన్యాయాలపై స్పందించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరు స్పందించాలని సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకుడు, ఎఐఆర్ఆర్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర యాదవ రెడ్డి అన్నారు. బుధవారం ఓసిటి మైదానంలో జరిగిన డక్క ప్రభాకర్ అభినందన సభకు యాదవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు, మహిళలకు, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్అవార్డు అందుకోవడం అభినందనీయం అన్నారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, వివిధ యూనియన్ల నాయకులు డక్క ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీడీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొద్దన వెంకటేశ్వర్లు, టీఏఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల కుమార్, లింగాల ఇమాన్యుయల్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అత్యధిక పోషకాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

చిరుధాన్యాలతో అత్యధిక పోషకాలు ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగి ఉంటాయని గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూపర్వైజర్ మంజు ల అన్నారు. బుధవారం మండల పరిధిలోని శంకరం తండా అంగన్వాడి కేంద్రంలో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాల ప్రదర్శనతో పాటు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, ప్రీ స్కూల్ పిల్లలకి క్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద,సుగుణ, సుజాత, విజయ, రమ, కృష్ణవేణి, రజిత,పూల, సంబలక్ష్మి, ఆశలు,తల్లులు, పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-నెక్కొండ

గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ఆయా శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నెక్కొండ ఎస్సై షేక్ జానీ పాషా కోరారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ, మైక్ పర్మిషన్ కోసం మీసేవ నందు డిడి, గ్రామ పంచాయతి నుండి అనుమతి పత్రాలలో పాటు పోలీస్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి ప్రింట్ తీసుకుని పోలీస్ స్టేషన్ లో నమోదు చేసినవారికి మాత్రమే పోలీస్ స్టేషన్ నుండి అనుమతి లభించునన్నారు. కావున ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి వినాయక విగ్రహాలు పెట్టాలనుకునే వాళ్ళు తప్పకుండా ఆన్లైన్ చేసుకోవాలన్నారు.

చందు ఆచూకి కోసం కేయూ పోలీసుల గాలింపు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి భీమారంకు చెందిన జనగాని చందు అనే బిటెక్ విద్యార్థి అదృశ్యమైన విషయంపై తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గాలిస్తున్నట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య తెలిపారు. విద్యార్థి తండ్రి జనగాం ప్రసాద్, కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. కేయూ పోలీసు స్టేషన్ పరిధి భీమారంకు చెందిన జనగాం చందు సింగపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 7వ తేదీన చందు ఇంటి నుంచి బయలుదేరి దుర్గామాత దేవాలయానికి వెళ్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన తల్లిదండ్రులు చందు ఆచూకి కోసం స్నేహితులు, బంధువుల ఇండ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లిదండ్రులు ఈ నెల 8వ తేదీన కేయూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న కేయూ పోలీసులు చందు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చందు బిటెక్‌లో ఎక్కువ సబ్జెక్టులు బ్యాక్‌లాగ్ ఉండడంతో మనస్థాపంతో ఇంటి నుంచి వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చందు ఆచూకి తెలిసిన వారు కేయూ పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు.

అంగన్‌వాడీ సమస్యల పరిష్కరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సెప్టెంబర్ 14న సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా
సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అంగన్‌వాడి ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ విమర్శించారు. అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 11వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మా ట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. గత 48 ఏళ్లుగా అంగన్‌వాడీ ఉద్యోగులు పేద ప్రజలకు సేవ చేస్తు న్న రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనాల్ని అమలు చేయడంలో కార్మిక చట్టాల్ని అమలు పరచడంలో మొండిగా వ్యవహరిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని తీవ్రంగా ఆయన విమర్శించారు. అంగన్‌వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల ప్రమాద బీమా ఈ ఎస్ ఐపిఎఫ్ సౌకర్యము అంగన్‌వాడి ఉద్యోగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా సెప్టెంబర్ 14వ తేదీన ఐసీడీఎస్, సీడీపీఓ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్నామని ధర్నాలను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ఎస్.కిరీటా, కే.ఉమా రాణి, జె.స్వరూప, పద్మావతి, ఎం.స్వప్న, ఎం.వసంత, రాజమ్మ, లక్ష్మి, మమత, మంజుల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దున్నేవాడికే భూమి దక్కాలి : సీపీఐ



నవతెలంగాణ-హసన్‌పర్తి

దున్నే వానికే భూమి దక్కాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్‌లో మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75వ వార్షికోత్సవ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మట్టి మనుషుల్ని విప్లవ వీరులుగా దిద్దినన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. రజాకార్ల గుండాలకు గోరి కట్టి నైజాం సైన్యాల్ని మట్టికరిపించి గ్రామాలను విముక్తిచేసి గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసింది సాయుధ పోరాటమేనని అన్నారు. దేశంలో స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా దొరల పెత్తందారుల దౌర్జన్యాలకు, దోపిడికి, అత్యాచారాలకు, పీడనకు, వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ మట్టి మనుషుల్ని విప్లవ వీరులుగా తీర్చిదిద్దిన వీరోచిత పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. అసమానతలకు కారణమైన భూస్వామ్య వ్యవస్థను అంతం చేసి దున్నేవానికి భూమి దక్కాలని తెలంగాణలో జరిపిన విప్లవ పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. కష్టజీవుల, కార్మికుల, రైతు కూలీల రక్తంతో తడిసి ఎరుపెక్కిన చరిత్ర తెలంగాణ పోరాటానిదేనన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు అసమాన త్యాగాలు చేసినారని ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, సిహెచ్.కమలమ్మ లాంటి ఎంతో మంది వీరవనితల తిరుగుబాటుకు ప్రతీకలైనారని నాటి జనగామతాలూకాలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి సంఘం పిలుపుతో తెగింపుతో పండించిన పంటను రక్షించుకొనుటకు విసునూరు దేశముకి గుండాలకు వ్యతిరేకంగా నిలిచి సంఘ బలముతో పంట సాధించుకోవడం జరిగిందన్నారు. సామాజిక న్యాయము, స్వేచ్ఛ, సమానత్వం భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ప్రజలు ప్రజా పోరాటాలలో మమేకం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు నేదునూరి రాజమౌళి, మండల సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య, తిరుపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, కొత్తగట్టు శ్యాంసుందర్, దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, భారత్ బచావో ఉద్యమ నాయకులు గోపు బుచ్చిరెడ్డి, గోపరాజు భద్రయ్య, వడ్లూరి సుధాకర్, ఎర్ర నాగరాజు, నేదునూరి రవికుమార్, నేదునూరి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్న కేయూ వీసీ : రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియపై నిరసన తెలియ చేసిన యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన అమానుష దాడికి నిరసనగా కేయు జేఎసి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా చేపడుతున్న దీక్షా శిబిరాన్ని టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన విద్యార్థులపై దాడులకు పాల్పడడం దురదష్టకరం తెలంగాణా కోసం మలి దశ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేసి పోరాడిన విద్యార్థి సంఘాల నాయకులను అణిచివేసే ధోరణి మానుకోవాలని హితవుపలికారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కోసం ఉద్యమం ప్రారంభించింది కాకతీయ యూనివర్సిటీ నుండే.ఇప్పుడు ఇదే కాకతీయ యూనివర్సిటీ నుండి నీ దురహంకార, నియంత పాలన నుండి విముక్తి కల్గించడా నికి విద్యార్థులు పోరాటానికి సన్నద్ధం అయితారు గుర్తుంచుకో.యూనివర్సిటీలో జరుగుతున్నా అక్రమాలను, లోపాలను ప్రశ్నించిన విద్యార్థులపై పోలీసులు భౌతిక దాడులు, థర్డ్‌డిగ్రీ ప్రయోగించి ఇబ్బంది పెట్టారు.కేసును టాస్క్ ఫోర్సు పోలీసులకు అప్పచెప్పి విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసారు.కొంతమంది పోలీసులు రాజకీయ నాయకుల కనుసన్నులో పనిచేస్తూ అతిగా ప్రవర్తిస్తున్నారు.కేయు వైస్ చాన్స్ లర్ బిఆర్ఎస్ కార్యకర్తగా మారి కేసిఆర్ తొత్తుగా వ్యవహరిస్తున్నాడు

పాటాలు చెప్పి విద్యార్థులకు భవిష్యత్‌ను నిర్మించాల్సిన అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ తాత్కాలిక లబ్ది కోసం రాజకీయ నాయకుల మూతులు నాకడం చాల సిగ్గుచేటు.హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే దీక్షకు సంఘీభావం.రాజీవ్ గాంధీ విద్య మిషన్ సర్వ శిక్ష అభియాన్ లో కాంగ్రెస్ పార్టీ హయంలోనే మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మిమ్ములను నియమించడం జరిగింది.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీమ్ కోర్ట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. ఇంతవరకు మీ ఉద్యోగాలు పర్మనెంట్ కాలేదు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి.కేంద్ర ప్రభుత్వం బిజేపి పార్టీ ఎస్.సి. వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద రిలే నిరాహార దీక్షలకు హన్మకొండ జిల్లా కమిటీ నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని మీ పోరాటంలో మేము భాగస్వాములు అవుతామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్, కొండా సురేఖ, సిరిసిల్ల రాజయ్య, కొండా మురళీధర్ రావు, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, వేం నరేందర్ రెడ్డి, కూచన రవళి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబబాద్ జిల్లా అధ్యక్షులు ఆయిత ప్రకాష్ రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ రియాజ్, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల/బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాలను ఎదిరించినవారికి అండగా ఉంటాం

కేయూ అకూట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి



అన్యాయాలను ఎవరు ఎదిరించినా వారికి అండగా ఉంటామని అకూట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ శ్రీనివాస్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో వీసీ, రిజిస్ట్రార్‌లు చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తూ, గత వారం రోజుల నుండి కేయూ ఎస్‌డీఎల్‌సీఈ యూనివర్సిటీ వద్ద దీక్ష చేస్తున్న విద్యార్థుల దీక్షా శిబిరాన్ని బుధవారం అకూట్ సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అకూట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ కేయూ వీసీ, రిజిస్ట్రార్ లు విద్యార్థులను, టీచర్లను, నాన్ టీచింగ్ ఉద్యోగులను భయ భ్రాంతులకు గురి చేస్తూ, అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. పీహెచ్‌డీ అడ్మిషన్‌లలో అవకతవకలు జరిగాయని విద్యార్థులు చేస్తున్న ఆరోపణలకు సంబంధిత డీన్లు, రిజిస్ట్రార్, వీసీలు సమాధానం చెప్పాలన్నారు. యూనివర్సిటీలో అనేక అక్రమాలకు పాల్పడుతూ ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను, టీచర్లను, నాన్ టీచింగ్ ఉద్యోగులను కక్ష గట్టి వేధిస్తున్న కేయూ అధికారులకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. ఇటువంటి అసమర్థ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. కేయూ పీహెచ్‌డీ అవకతవకలపై ప్రశ్నించిన విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేసిన ఘటనలో 8 మందికి వారం కిందట బెయిల్ మంజూరు చేయగా, మిగిలిన ఇద్దరినీ 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం బుధవారం సాయంత్రం ఆ ఇద్దరికి కూడా హన్మకొండ మూడవ మునిసిపల్ మెజిస్ట్రేట్ బెయిల్ మంజూరి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, అకూట్ ప్రతినిధులు, బోధనబోధనేతరర సిబ్బంది పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్ ఆదేశాలను బహిష్కరిస్తున్నాం

నవతెలంగాణ-హసన్‌పర్తి

యూజీసీ నియమ నిబంధనలకు విరుద్ధంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవిలో కొనసాగుతున్న ఆంధ్ర పెట్టుబడిదారి దోపిడీ భావజాలం కలిగిన రిటైర్డ్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే రిజిస్ట్రార్‌ను, ఆయన ఇచ్చే ఆదేశాలను మేమే బహిష్కరిస్తున్నామని కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (కుర్సా) అధ్యక్షుడు తాళ్లపల్లి నరేష్‌గౌడ్ ప్రకటించారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ వివేకానంద రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్‌లో స్కాలర్స్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుర్సా అధ్యక్షుడు నరేష్‌గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు రిజిస్ట్రార్‌గా అక్రమంగా పాలన పదవిలోకి వచ్చినప్పటినుండి అన్యాయం, అక్రమాలకు వ్యతిరేకంగా, న్యాయం కోసం ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న యూనివర్సిటీ విద్యార్థి లోకాన్ని పోలీసులతో బెదిరిస్తూ, అనేక అక్రమ కేసులు నమోదు చేయిస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేసే కుట్రలకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ అయిన కాకతీయ యూనివర్సిటీ వీసీ రిజిస్ట్రార్‌లను తక్షణమే భర్త రఫ్ చేయాలని, లేకపోతే రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఇట్టబోయిన తిరుపతి, ఎంఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి వడ్డేపల్లి మధు, దివ్యాంగుల అధ్యక్షుడు సాంబన్న, సంపత్, విష్ణు, సోమరాజు, సురేష్, అనిల్, విష్ణు, జానకిరామ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి : సీపీఎం

నవతెలంగాణ-మట్టెవాడ



మునిసిపల్ విధుల్లో ఉంటూ బుధవారం చనిపోయిన మైదం మైదం జనార్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ సిపిఎం జిల్లా నాయకులు రత్నమాల డిమాండ్ చేశా రు. మున్సిపల్ కార్మికులగా పనిచేస్తున్న మైదం జనార్ధన్ గుండెపోటుతో చనిపోగా హరిజన వాడలోని ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులు సమర్పించిన ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్మి కుడు మైదం జనార్ధన్ (46) 25 సంవత్సరాలనుండి మున్సిపల్ కార్మికునిగ పనిచేస్తూ జీవితున్నారని సంవత్సర క్రితం ఆయన కుమారుడు చనిపోయాడని ఇప్పుడు కుటుంబానికి ఆధారంగా ఉన్న జనార్ధన్ నేడు 10 గంటలకు ఊరసుగుట్ట అమ్మోరు పేట డంపింగ్ యాడ్ వద్ద చెత్త డంపింగ్ చేస్తుండగా సడన్గా గుండెనొప్పి వచ్చి ఆవస్మరక స్థితికి చేరగా అతనితో ఉన్న కార్మికులు ఎంజీఎంలో లో చేర్చగా చనిపోయాడని అన్నారు. మున్సిపల్ కార్మికుడు జనార్ధన్ మతితో వారికుటుంబం అనాధాలుగా మారరనీ ప్రభుత్వం జనార్ధన్ కుటుంబానికి 10 లక్ష ల ఎగ్జిగ్రేసీయో, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీకి మాదిగలచే గుణపాఠం తప్పదు

ఎంఎస్‌పీ తూర్పు ఇంచార్జీ ఈర్ల కుమార్ మాదిగ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 18నుండి 22వరకు జరిగే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మాదిగలచే గుణపాఠం తప్పదని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ హెచ్చరించారు. రాబోయే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ బుధవారం కాశిబుగ్గలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను దండోరా నేత పోలేపాక యాదగిరి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఈర్ల కుమార్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి, అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా బిజెపిమాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. కాగా ఈ రిలే నిరాహార దీక్షలకు సామాజిక ఉద్యమ నేత పెరుమల లక్ష్మణ్ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, మహిళా అధ్యక్షురాలు గద్వాల కష్ణవేణి, నాయకులు కలకోట గిరి, కొండ్ర రాజు, పెండ్యాల అరుణ్, బండారి రాజ్ కుమార్, వినయ్, రవి, కరుణాకర్ పాల్గొన్నారు.

చింతల్‌లో చైన్ స్నాచింగ్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ పరిధి చింతల్ లో మచ్చిక వినోద ఒంటరి మహిళా ఉదయం తెల్లవారు జామున సుమారు 4:30 గంటలకు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పోయారని మిల్స్ కాలని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా స్థానిక పోలీస్ వెళ్లి వివరాలు సేకరించి, నిందితుల గుర్తించేందుకు చర్యలు జరుగుతున్నాయని సీ ఐ తెలిపారు. ఈ క్రమంలో నగరంలో వరుసగా దొంగలు బీభత్సం సష్టిస్తున్నారు. వరంగల్ మట్టవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల వద్దిరాజు అపార్ట్మెంట్లో భారీ చోరీ జరిగింది. ఇట్టి విషయం మర్చిపోకముందే చింతల్ లో చైన్ స్నాచింగ్ జరగడం వల్ల రోజు రోజుకు దొంగలు వినూత్న రీతిలో చోరీలకు పాల్పడుతు న్నారు.దొంగల బెడదతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతు న్నారు.

దొంగల నివారణ కోసం పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నప్పటికీ దొంగలు బెడద తీవ్రమవుతుంది ఇప్పటికైనా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు చర్చించుకుంటున్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలి అని బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని తహసిల్దార్ ఆఫీస్ ముందు సమ్మె చేశారు.ఈ సమ్మెలో బాగంగా అంగన్వాడీ టీచర్లు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి, ఉపాధ్యక్షురాలు భవాని లక్ష్మీదేవి, కోశాధికారి లక్ష్మి జిల్లా కమిటీ మెంబర్ అనిత, అంగన్వాడీ టీచర్లు స్వరూప, లత, నీలా, జ్యోతి, కవిత, శారద, విజయ, అరుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నేత గటిక నరసయ్య వర్ధంతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ చెందిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు, స్వాతంత్ర సమర యోధుడు కామ్రేడ్ గటిక నరసయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ నాయకుడు కందిక చెన్న కేశవులు,నెక్కొం డ గ్రామీణ హితకారిణి సేవా సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్యలు కలిసి కామ్రేడ్ నరసయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వుప్పలయ్య,కుడికాల దూడయ్య, గటిక స్వామి, పర్తం ఎల్లస్వామి, నల్లపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయుస్మాన్‌భవ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుస్మాన్‌భవ సేవలు సద్వినియోగం చేసుకోవాలని చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మమహేష్ అన్నారు. మండలం లోని చింతనెక్కొండ పీహెచ్‌సీలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆస్పత్రిలో జరిగే హెల్త్ మేళాలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పన గురించి వివరించారు. వైద్యసేవల గురించి వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ నవ్యకృష్ణ, ఏఎన్ఎం శారద, రెండవ ఏఎన్ఎం రజిత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఎఫ్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుత పాయి జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్, ఏవో యాకాంబరం, వైస్ ప్రిన్సిపల్ రాజు, శ్రీలత, బిక్షపతి, శ్రీరామమూర్తి, అశోక్, రమేష్, మైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కమలేష్,మౌనిక, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి అయిన ప్రవీణ్ కళాశాలకు క్రీడా వస్తువులు బహుకరించారు.

పోషకాహార మాసోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ప్రాజెక్ట్ పైడిపల్లి సెక్టర్ పరిధిలోని 14వ డివిజన్ సుందరయ్య నగర్ అంగన్ వాడి కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ విశ్వజ లు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు రక్తహీనత గురించి, అదేవిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల స్త్రీలు రక్తహీనతకు గురవుతారని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జక్కుల లావణ్య, పోషణ అభియాన్ కార్తీక్, అంగన్వాడి టీచర్స్ కే.లత, రత్నశ్రీ, శోభారాణి, వసంత, యశోద, మణి, పున్నమ్మ, విక్టోరియా, ఆయా స్వరూప, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.